



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ప్రకాశం
బాపట్ల

గురువారం 9 అక్టోబరు 2025 పేజీలు 8




## కూటమి ర్యాలీ అదుర్స్

ఒంగోలులో ఏఎంసి కమిటీ ప్రమాణ స్వీకారోత్సవ భారీ బైక్ ర్యాలీ

కాన్వాయ్‌పై మంత్రి స్వామి, ఎంపి మాగుంట, ఎమ్మెల్యేలు దామచర్ల, ఉగ్ర, బిఎన్, రియాజ్, కూటమి నేతలు ప్రజలకు అభివాదం

మినీ స్టేడియం వద్ద ప్రారంభం, సభా వేదిక ఏ1 వరకు ఉత్సాహంగా కొనసాగిన ర్యాలీ

8 లో...

# అన్నదాతలకు అండగా నిలవాలి

- నూతన సంస్కరణలతో రైతు సంక్షేమానికి కృషి చేయాలి
- రాష్ట్ర మంత్రి డాక్టర్ డోల శ్రీబాలవీరాంజనేయస్వామి
- అట్టహాసంగా ఒంగోలు వ్యవసాయ మార్కెట్ యార్డు కమిటీ ప్రమాణ స్వీకారోత్సవం
- ఎమ్మెల్యే దామచర్ల సమక్షంలో చైర్మన్‌గా రాచగర్ల వెంకట్రావు ప్రమాణ స్వీకారం
- వైస్ చైర్మన్‌గా చిట్టెం ప్రసాద్, 14 మంది డైరెక్టర్లు ప్రమాణం
- హాజరైన ఎంపి మాగుంట, ఎమ్మెల్యేలు ఉగ్ర, బిఎన్‌లు, ఇన్‌చార్జ్ ఎరిక్షన్, దామచర్ల సత్య, షేక్ రియాజ్, తేజస్విని, కూటమి నేతలు




ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఒంగోలు వ్యవసాయ మార్కెట్ కమిటి (ఏఎంసి) ప్రమాణ స్వీకారం బుధవారం ఒంగోలులోని ఏ1 కన్వేన్షన్ హాల్లో అట్టహాసంగా జరిగింది. ముందుగా నగరంలోని మినీ స్టేడియం వద్ద నుండి సభ స్ధలి వరకు భారీ బైక్ ర్యాలీని నిర్వహించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఒంగోలు శాసన సభ్యులు దామచర్ల జనార్ధన్ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖామంత్రి డా. డోల శ్రీబాల వీరాంజనేయస్వామి, ఒంగోలు ఎంపి మాగుంట శ్రీనివాసులురెడ్డి, ఒంగోలు శాసన సభ్యులు దామచర్ల జనార్ధన్, కనిగిరి శాసన సభ్యులు డా. ఉగ్ర నరసింహారెడ్డి, సంతనూతలపాడు శాసన సభ్యులు బీఎన్ విజయ కుమార్, మారిటైం బోర్డు ఛైర్మన్ దామచర్ల సత్య, కల్చరల్ మిషన్ ఛైర్‌పర్సన్ తేజస్వీని,

మిగతా 5లో

## కొండపి నియోజకవర్గానికి వెలుగొండ జలాలు

### డిపిఆర్ సిద్ధం చేయాలని మంత్రి స్వామి ఆదేశం



టంగుటూరు, మేజర్‌న్యూస్: వెలుగొండ జలాలు కొండపి నియోజకవర్గానికి తీసుకొచ్చేందుకు అవసరమైన డిపిఆర్ సిద్ధం చేయాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి అధికారులను ఆదేశించారు. బుధవారం టంగుటూరు మండలం తూర్పు నాయుడుపాలెం క్యాంపు కార్యాలయంలో జలవనరుల శాఖ అధికారులతో మంత్రి స్వామి సమీక్షించారు. మంత్రి డా.స్వామి కృషితో వెలుగొండ నుంచి పునుగోడు రిజర్వాయర్ ద్వారా కొండపి ప్రాంతంలోని పాలేరు పరివాహక ప్రాంతంలోని చెరువులకు 1.06 టీఎంసీల నీటిని ఇచ్చేందుకు కూటమి ప్రభుత్వం ఇటీవల అనుమతులు ఇచ్చింది. వెలుగొండ పూర్తయ్యాక ఆ నీటిని తూర్పు ప్రధాన కాలువ ద్వారా పునుగోడు రిజర్వాయర్ నుంచి కాలువ ద్వారా నియోజకవర్గంలోని చెరువులకు తీసుకొచ్చేందుకు డిపిఆర్ సిద్ధం చేయాలని మంత్రి స్వామి అధికారులను ఆదేశించారు.




మాజీ ఉప రాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యానాయుడ్ని బుధవారం నెల్లూరులోని స్వర్ణభారతి ట్రస్ట్‌లో మర్యాద పూర్వకంగా కలిసిన ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి.



కూటమి ప్రభుత్వంలో రహదారులకు మహర్దశ

6 లో...



రూ.11.80 కోట్లతో అద్దంకి రహదారుల ఆధునికీకరణ






## రైతులకు అవగాహన సదస్సు

కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం మన గ్రోమోర్ వారి ఆధ్వర్యంలో యజలి గ్రామంలో రైతులకు మెగా అవగాహన సదస్సు నిర్వహించారు. దీనిలో భాగంగా రింగ్ ఆట నిర్వహించి ప్రతిభకనబరిచిన వారికి వరుసగా ప్రథమ,ద్వితీయ,తృతీయ బహుమతులు ఒక టేబుల్ ఫ్యాన్, వాటర్ బాటిల్స్ సెట్, క్రికెట్ బాట్ ను అందజేశారు. ఈ సదస్సులో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా మన గ్రోమోర్ ఏరియా మేనేజర్ రేవంత్ రైతులను ఉద్దేశించి వరి పంటలో తీసుకోవాలిచిన జాగ్రత్తలు వివరించారు. ఈ కార్యక్రమంలో 120 మందికి పైగా రైతులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మన మన గ్రోమోర్ మేనేజర్ సతీష్,ఈశ్వరాచారి,స్వామి తదితరులు పాల్గొన్నారు.

## భట్టిప్రోలు మండల ఆర్ఐగా జక్రయ్య



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: భట్టిప్రోలు మండల ఇన్చార్జి రెవెన్యూ ఇన్స్పెక్టర్ గా మంద్రు జక్రయ్య నియమితులయ్యారు.జక్రయ్య ఇన్చార్జి ఆర్ఐ గా బుధవారం బాధ్యతలు చేపట్టారు.గతంలో ఈయన మండలంలోని పలు గ్రామాలకు విఆర్ఓగా పనిచేశారు.ప్రస్తుతం చింతమోటు గ్రామ విఆర్ఓ గా పని చేస్తున్న ఈయన మండలంలోని పలువురకు సుపరిచితులే.ఇన్చార్జి ఆర్ ఐ గా నియమితులైన జక్రయ్యను పలువురు వీఆర్వోలు,కార్యాలయ సిబ్బంది అభినందనలు తెలిపారు.



## విద్యార్థుల్లో ఏకాగ్రత అలవడుతుంది

నగరం, మేజర్‌న్యూస్: చిత్రలేఖనంతో విద్యార్థుల్లో మానసిక ఒత్తిడి తగ్గించి ప్రశాంతతను పెంపొందించటమేగాక, ఏకాగ్రత అలవడి చదువులో ముందుంటారని బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి యల్లాప్రగడ సీతాపతి అన్నారు. బుధవారం మండల పరిధిలోని ఉల్లిపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధాని నరేంద్ర మోదీ జన్మదినాన్ని పురస్కరించుకుని భారతీయ జనతా పార్టీ సేవా పక్షోత్సవాల్లో భాగంగా చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. అనంతరం విజేతలకు నగదు బహుమతులందజేశారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షురాలు కొలగాని సునీత, జిల్లా కార్యదర్శి కోటపాటి కోటేశ్వరరావు, మండల అధ్యక్షుడు జుజ్జువరపు సురేష్, మాజీ మండల అధ్యక్షుడు అంకెం శివనాగేశ్వరరావు, బీజేపీ నాయకుడు యార్లగడ్డ చింతయ్య, పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## రైతుబంధు పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

వేమూరు(భట్టిప్రోలు)మేజర్‌న్యూస్: వ్యవసాయ మార్కెట్ యార్డ్ ద్వారా అమలవుతున్న రైతుబంధు పథకాన్ని ప్రతి ఒక్క రైతు సద్వినియోగం చేసుకునే విధంగా అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని మార్కెట్ యార్డ్ చైర్మన్ గొట్టిపాటి జయ వెంకట పూర్ణ కుమారి తెలియజేశారు.బుధవారం వేమూరు వ్యవసాయ మార్కెట్‌యార్డ్‌లో యార్డ్ పాలకవర్గ సభ్యులతో సమావేశం నిర్వ హించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతుబంధు పథకం ద్వారా ప్రభుత్వం యార్డ్‌లో నిల్వ ఉంచిన పంటలకు తక్కువ వడ్డీతో రుణాలు అంది స్తుందన్నారు. ఈ పథకాన్ని రైతులు సద్వినియోగపరుచుకునే విధంగా వారికి అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని తెలియజేశారు. వేమూరు మార్కె ట్ యార్డ్ పరిధిలో కొత్త గా అనంతవరం, ఇంటూరు,చదలవాడ గ్రామాల్లో చెక్ పోస్టుల ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు.అదేవిధంగా మార్కెట్ యార్డ్ గోదాముల మరమ్మతులు చేసేందుకు సమావేశంలో తీర్మానించారు. సమావేశంలో యార్డు కార్యదర్శి అజిత్ సింగ్,రేపల్లె ఏడీఏ లక్ష్మి,యార్డ్ పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు.



వేటపాలెం, మేజర్‌న్యూస్: స్థానిక జిల్లా పరిషత్ హైస్కూల్లో బుధవారం స్థానిక ఎస్సై పి.జనార్దన్ విద్యార్థులకు నేడు సమాజంలో జరిగే వివిధ నేరాలు, మోసాలు, చెడు ప్రవర్తనలకు సం

## సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన

బంధించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు వికృతమైన వేషభాషలు, చెడు స్నేహాలు, మాదకద్ర వ్యాలు, ఇన్‌స్టాగ్రామ్ లాంటి సోషల్ మీడియాలకు దూరంగా ఉండాలని, బడి లోపల, బడి బయట మంచి ప్రవర్తన కలిగి ఉండాలని, సైబర్ నేరాల పట్ల తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని, ఇంటి పరిసరాలలో, లోపల ఎవరైనా పిల్లల, కుటుంబ సభ్యుల, ఇతరుల పట్ల అనుచితంగా ప్రవర్తిస్తే వెంటనే స్పందించి112కు ఫోన్ చేయాలని తెలియజేశారు. పాఠశాలలో ముఖ్యంగా ఆడపిల్లల కు తోటి విద్యార్థుల నుంచి, ఉపాధ్యాయుల నుంచి ఇబ్బందికర సమస్యలు ఏర్పడిన ప్పుడు వెంటనే ప్రధానోపాధ్యాయులకు, స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయాలని, అంతేకా కుండా పాఠశాల పరిసరాలలో జరిగే అన్ని కార్య కలా పాలపై సిసి కెమెరాల ద్వారా నిఘా ఉం చడం జరిగింద న్నారు. బడి లోపల, బడి బయట ఎవరైనా చట్ట వ్యతిరేకమైన టువంటి చర్యలకు పాల్పడితే వెంటనే అరెస్ట్ చేయడం జరుగుతుం దని హెచ్చ రించారు. కార్యక్రమంలో ఇన్చార్జి ప్రధాన ఉపాధ్య యులు ఉమ్మిటి వేణుగోపాలరావు, స్టాఫ్ సెక్రటరీ కాల్వ సోమశేఖర్, ఉపాధ్యాయినీ, ఉపా ధ్యాయులు, పోలీస్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## జార్జి ఇంజనీరింగ్ కళాశాలలో జీఎస్టీపై అవగాహన



మార్కాపురం, మేజర్‌న్యూస్: స్థానిక డాక్టర్ శ్యామ్యూల్ జార్జ్ ఇంజనీరింగ్ అటానమస్ కళాశాలలో బుధవారం జీఎస్టీ 2.0 పై ఏర్పాటు చేసిన వకృత్వపు పోటీలను జీఎస్టీ డిప్యూటీ కమిషనర్ కే.సుమన్ సందర్శించారు. ఈ సందర్భంగా వారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు జీఎస్టీలో తీసుకొచ్చిన పెను మార్పుల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. పేద మధ్యతరగతి వర్గాలకు ప్రభుత్వం అందిస్తున్న సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ అనే ఈ పథకాన్ని ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండి దీని ఫలాలు అందరూ సద్వినియోగం చేసుకో వాలని ఎక్కడైనా అమలు కానిచోట వెంటనే ప్రభుత్వం ఇచ్చిన టోల్ ఫ్రీ నెంబర్‌కు తెలియజే యాలని కోరారు. ఈ సందర్భంగా కిరాణా సామాగ్రి రోజువారి నిత్యవసర వస్తువులు ఆరోగ్యం, జీవిత బీమా మందులు స్టేషనరీపై తగ్గిన జీఎస్టీ రేట్ల గురించి విద్యార్థులకు వివరించారు. జీఎస్టీ 2.0 సంస్కరణలతో ప్రతి నెల ఎంత ఆదా చేస్తున్నారో తెలుసుకోవడానికి క్యూఆర్ కోడ్ ఉపయోగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ రాజబాబు అధ్యాపక అధ్యపకేతర సిబ్బందితోపాటు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## కల్తీమద్యం పేటెంట్ దారులు టిడిపి: సయ్యద్ గౌస్



మార్కాపురం, మేజర్‌న్యూస్: తాజాగా పట్టుబడుతున్న కల్తీమద్యం ఘటనలతో రాష్ట్రంలో కల్తీమద్యం పేటెంట్ దారులు టీడీపీ నేతలేనని తేలిపోయిందని వైసీపీ మైనార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి సయ్యద్ గౌస్ మోహిద్దీన్ విమర్శించారు. ఈ సందర్భంగా సయ్యద్ గౌస్ మోహిద్దీన్ మాట్లాడుతూ కల్తీ మద్యంతో అమాయక పేద ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడొద్దు అని విజ్ఞప్తి చేశారు. కల్తీమద్యం తయారు చేసే టీడీపీ నేతలు వైసీపీని దూషించడం వింతగా ఉందన్నారు. మద్యం అమ్మకాలను తగ్గించే చర్యలను నాటి ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి వైసీపీ ప్రభుత్వం తీసుకొంటే కల్తీ మద్యం తయారు చేసిందని టీడీపీ, బీజేపీ, జనసేన నేతలు నాడు విమర్శిం చారని ఆయన మండిపడ్డారు. కానీ నేడు రాష్ట్రంలో ఎక్కడ కల్తీ మద్యం పట్టుబడుతున్నా దానికి సూత్ర ధారులు టీడీపీ నేతలేనని బట్టబయలవు తోందన్నారు. ఈ ఘటనలతో కల్తీ మద్యం ఎవరి హయాంలో తయారవుతోందో ప్రజలకందరికీ తెలిసిపోయిందని ఆయన గుర్తుచేశారు. ఇప్పటికైనా కూటమినేతలు నేతలు తమ వైసీపీపై చౌకబారు విమర్శలు మానుకొని అభివృద్ధిపై దృష్టి సాధిస్తే బాగుంటుందని ఆయన కోరారు. కల్తీ మద్యం సూత్రధారులెవ్వరో ప్రజలకు తెలిసిపోయిందని, వచ్చే ఎన్నికల్లో కూటమి సర్కార్‌కు నూకలు చెల్లినట్లేనని ఆయన హెచ్చరించారు.

## డీజే సౌండ్ బాక్సులు వాడరాదు: సిఐ సుబ్బారావు



మార్కాపురం, మేజర్‌న్యూస్: పట్టణ, మండలాల పరిధిలో ఫంక్షన్లకు తిరునాళ్లకు ఏదైనా ఇతర కార్యక్రమాలకు ఎవరైనా మైకు సిస్టం వాడే సమయంలో డీజేలకు అనుమతి లేదని మార్కా పురం సిఐ సుబ్బారావు తెలియజే శారు. డీజేలను అధిక సంఖ్యలో వాడటం వల్ల ఆ శబ్దాలకు ఈ మధ్యకాలంలో చిన్నపిల్లలు, వృద్ధులు, గుండె జబ్బు సమస్యలు ఉన్నవారికి అనేక సమస్యలు వస్తున్నాయన్నారు. ఎవరైనా ఎలాంటి ఫంక్షన్లు, ఉత్సవాలు తిరునాళ్లు అలాగే మీటింగులు జరుపుకోవాలని ఉం టారో వారు ఖచ్చితంగా స్థానిక ఎస్సై ద్వారా సబ్ డివిజనల్ పోలీస్ అధికారికి పర్మిషన్ అప్లై చేసుకో వాలన్నారు. పర్మిషన్ పొందిన వారు మైకు లేదా ఏదైనా సౌండ్ బాక్స్‌లు పరిమిత సంఖ్యలో మాత్ర మే వాడుతూ, సౌండ్ మించకుండా ఉండేలి అన్నారు. అలా కాకుండా ఎవరైనా నిబంధనలు ఉల్లంఘించినట్లయితే అటువంటి వారిపైన చట్టపరమైనటువంటి చర్యలు తీసుకోవడం జరుగుతుందని సిఐ సుబ్బారావు తెలిపారు.

## చీరాల ఎంపిడిఓగా బాధ్యతలు చేపట్టిన ఎన్.విజయ



చీరాల, మేజర్‌న్యూస్: మండల అభివృద్ధి అధికారి ఎన్.విజయ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా కార్యాలయంలో సిబ్బంది ఆమెకు స్వాగతం పలికారు. గతంలో ఎన్.విజయ దోర్నాల ఎంపీడీఓగా విధులు నిర్వ ర్తించారు. చీరాల మండలంలో అభివృద్ధి కార్య క్రమాలను మరింత వేగవంతంగా, పారద ర్శకంగా అమలు చేయడానికి కృషి చేస్తానని ఎంపిడివో ఎన్. విజయ తెలిపారు. కార్యక్ర మం లో సురేష్, డానీ, శ్రీను, సిబ్బంది పాల్గొన్నారు.



## వివాహ మహోత్సవంలో అన్నా

మార్కాపురం రూరల్, మేజర్‌న్యూస్: మండలంలోని పెద్దనాగులవరం గ్రామంలో దేరంగుల సుబ్బయ్య, అంకమ్మ కుమారుడు వివాహ మహోత్సవానికి హాజరై నూతన వధూవరులు అంజి, పండును ఆశీర్వదించిన గిద్దలూరు మాజీ శాసనసభ్యులు, మార్కాపురం నియోజకవర్గ వైఎస్సార్సీపీ ఇంచార్జి అన్నా రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.



## గోలమారి శ్రీనివాసరెడ్డిని పరామర్శించిన అన్నా

మార్కాపురం, మేజర్‌న్యూస్: మార్కాపురం మున్సిపా లిటీ పరిధిలోని 8వ వార్డ్ ఇంచార్జి గోలమారి శ్రీనివాసరెడ్డి(బొబ్బిలి) అనారోగ్యానికి గురై వారిస్వగృహంలో విశ్రాంతి తీసుకుంటుండగా విషయం తెలుసుకున్న గిద్దలూరు మాజీ శాసనసభ్యులు, మార్కాపురం నియోజకవర్గ వైఎస్సార్సీపీ ఇంచార్జి అన్నా రాంబాబు శ్రీనివాసరెడ్డిని పరామర్శించడం జరిగింది.



## గణపవరంలో వాల్మీకి జయంతోత్సవం

త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: ప్రపంచ మానవాళికి భక్తిదాయకమైన రామాయణ చరిత్రను రచించిన మహర్షి శ్రీ వాల్మీకి జయంతి ఉత్సవాన్ని మండలంలోని గణపవరం గ్రామంలో వాల్మీకులు శాస్త్రోక్తంగా సాంప్రదాయ పద్ధతులతో రాత్రి వేద పండితులచే వైభవంగా వాల్మీకి జయంతి ఉత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గణపవరం వాల్మీకి సామాజిక నాయకులు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు మహర్షి వాల్మీకి రచించిన రామాయణం మహాకావ్యంలో గల నీతి సూక్తులు అందరికీ క్షేమ దాయకంగా ఉండే విధంగా రామాయణంలో రాసినసూక్తులు ప్రతి ఒక్కరూ పాటించాలని వారి కోరారు. ఈ కార్యక్రమానికి పండితులు కొత్త స్తోత్రాలను చదివి వినిపించారు. అనంతరం మహర్షివాల్మీకి ఎం.వీరాంజనేయులు, ఎం.కోటయ్య, ఆవుల భాస్కరరావు, ఎం.నాగార్జున, బి.వెంకటేశ్వర్లు, ఎన్.వెంకటేశ్వర్లు, ఆర్.వీరయ్య, ఎం.ప్రసన్న, గ్రామంలోని మహిళలు, విద్యార్థులు, బాలబాలికలు మహర్షికి ఘనంగా కర్పూర నీరాజనాలు సమర్పించారు. వచ్చిన వారికి పండితులు సత్యనారాయణ తీర్థ ప్రసాదాలు అందించి ఆశీర్వదించారు.

# ప్రజా సమస్యల పరిష్కారం కోసమే పబ్లిక్ గ్రీవెన్స్



కొమరోలు, మేజర్‌న్యూస్: ప్రజా సమస్యలను పరిష్కరించాలనే లక్ష్యంతో గిద్దలూరు శాసన సభ్యులు ముత్తుముల అశోక్‌రెడ్డి ఆధ్వర్యంలో మండల కేంద్రాల్లో పబ్లిక్ గ్రీవెన్స్‌ను నిర్వహిస్తున్నామని దీనిని ప్రతి ఒక్కరూ ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని నియోజకవర్గ తెలుగు దేశం నాయకులు ముత్తుముల కృష్ణ కిషోర్ రెడ్డి బుధవారం కొమరోలులోని సచివాలయ ప్రాంగణం లో ఏర్పాటు చేసిన పబ్లిక్ గ్రీవెన్స్‌లో తెలియజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమానికి స్థానిక మండల నాయకులు కొమరోలు సొసైటీ బ్యాంక్ చైర్మన్ ముత్తుముల సంజీవరెడ్డి అధ్యక్షత వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ పబ్లిక్ గ్రీవెన్స్‌లో పాల్గొన్న ప్రతి ఒక్కరు వారి సమస్యలను అర్జీ రూపంలో వారి ఆధార్ కార్డు జిరాక్స్‌తో కలిపి అందజేయాలని, ప్రజలు తమ గ్రామాల్లో సమస్యలను వ్రాత పూర్వకంగా తెలియచేస్తే వాటిని గవర్నమెంట్ పోర్టల్‌లో అప్డేట్ చేసి వాటిని పరిష్కారం చేయటం జరుగుతుందన్నారు. గతంలో లాగా కాకుండా, సంబంధిత అధికారులు బాధ్యతాయుతంగా వాటి పరిష్కారానికి జవాబుదారీగా ఉంటారన్నారు. ప్రజలు నిర్భయంగా ప్రభుత్వంపై నమ్మకంతో తమ సమస్యలను తెలియచేయవచ్చునన్నారు. అనంతరం ముత్తుముల సోదరులు సంజీవరెడ్డి, కృష్ణ కిషోర్ రెడ్డిలు ఆయా గ్రామాల నుండి వచ్చిన ప్రజల నుండి అర్జీలను స్వీకరించి అక్కడికక్కడే అధికారులతో మాట్లాడుతూ సమస్యలను పరిష్కరించే దిశగా ప్రయత్నం చేస్తామన్నారు. స్థానికంగా పంచాయతీ కార్యదర్శులు, వీఆర్వోలు గ్రామాలలో సమస్యలను అక్కడికక్కడే తీర్చే విధంగా ప్రణాళికలు ఏర్పాటు చేసుకోవాలని, సమస్యలు గ్రామస్థాయిలో పరిష్కారం కాకుంటేనే మండల స్థాయికి, జిల్లా స్థాయి కి, ఇంకా పైస్థాయికి పోవడం జరుగుతుందని, కావున అధికారులు బాధ్యతాయుతంగా పనిచేసి, సమస్యలు పరిష్కరించి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ డి భాగ్యలక్ష్మి, సివిపిపియు యంగ్ ప్రొఫెషనల్ ఎండి పోజాన్, మండల పార్టీ అధ్యక్షులు బోనేని వెంకటేశ్వర్లు, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ గోడి ఓబుల్ రెడ్డి, ఎడమకల్లు సొసైటీ బ్యాంక్ చైర్మన్ బిజ్జం రవీంద్రారెడ్డి, వి.శంకర్‌రెడ్డి, బిజ్జాల తిరుమల రెడ్డి, చేరెడ్డి వెంకటేశ్వర్‌రెడ్డి, మండల నాయకులు, ఆయా గ్రామాల నుండి వచ్చిన అర్జీదారులు పాల్గొన్నారు.

# గ్రానైట్ మైనింగ్ సీనరేజ్‌ను ప్రైవేట్ సంస్థకు ఇవ్వవద్దు

**సీనరేజ్ వసూలు ప్రభుత్వమే చేపట్టాలి**
**ఏ.ఎం.ఆర్.సంస్థను రద్దు చేయాలి**
**ప్రజాసంఘాల ఐక్యవేదిక రౌండ్ టేబుల్ సమావేశంలో తీర్మానం**



చీమకుర్తి, మేజర్‌న్యూస్: గ్రానైట్ మైనింగ్ సీనరేజ్ వసూలు ప్రైవేట్ సంస్థలకు అప్పగించటాన్ని వ్యతిరేకిస్తూ గ్రానైట్ ఫ్యాక్టరీ యజమానులతో ప్రభుత్వం వెంటనే చర్చలు జరిపి సమ్మె విరమింప చేయాలని, పనులు కోల్పోయిన కార్మికుల ఉపాధి కాపాడాలని, వలస కార్మికులను ప్రభుత్వం ఆదుకోవాలని, సినరేజ్ వసూలు ప్రభుత్వం చేయాలని, ఏఎంఆర్ సంస్థను రద్దు చేయాలని, పెంచిన సీనరేజ్ తగ్గించి చిన్న పరిశ్రమలను ఆదుకోవాలని ప్రజాసంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం సీఐటీయూ జిల్లా నాయకులు పి.ఆంజనేయులు అధ్యక్షతన పంగులూరి కృష్ణయ్య భవనంలో జరిగింది. సిఐటియు జిల్లా అధ్యక్షులు కాలం సుబ్బారావు, రైతు సంఘం జిల్లా కార్యదర్శి పి.వెంకట్రావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గ్రానైట్ మైనింగ్ సీనరేజ్ వసూలు ప్రైవేట్ సంస్థలు ఏ. ఎం. ఆర్.కి అప్పగించడాన్ని తీవ్రంగా ఖండించారు. పనులు కోల్పోయిన కార్మికుల ఉపాధి కాపాడాలని పెంచిన రాయల్టీ తగ్గించి చిన్న పరిశ్రమలను ఆదుకోవాలని, వలస కార్మికులను ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం జిల్లా నాయకులు దోమల పుల్లయ్య, అనగారిన కులాల జేఏసీ మండల అధ్యక్షులు కొండలరావు, దళిత సేవ ఫౌండేషన్ సి. హెచ్.ఎలమంద బాబు, గిరిజన సంఘం నాయకులు శ్రీకాంత్, ఆర్పీఎఫ్ నాయకులు ఇ.శంకరు, వృత్తిదారుల సంఘం మండల నాయకులు సిహెచ్ కొండయ్య, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు ఇట్టా నాగయ్య, కెవిపిఎస్ మండల నాయకులు టీ.రామారావు, రైతు సంఘం మండల కార్యదర్శి బెజవాడ శ్రీనివాసరావు, కొల్లూరు వెంకటేశ్వర్లు, జాకీ మేస్త్రుల యూనియన్ నాయకులు డి సురేష్, జవగల్ తదితరులు పాల్గొన్నారు.

## న్యాయ వ్యవస్థ మీద దాడి మనుస్మృతి అమలులో భాగమే




చీమకుర్తి, మేజర్‌న్యూస్:సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ గవాయి మీద జరిగిన దాడి మొత్తం న్యాయ వ్యవస్థ మీద రాజ్యాంగం మీద జరిగిన దాడి అని కుల నిర్మూలనా పోరాట సమితి జిల్లా కార్యవర్గ సభ్యులు ఆరె తోటి రాంబాబు అన్నారు.గవాయి మీద జరిగిన దాడిని నిరసిస్తూ కెవిపిఎస్ ఆధ్వర్యంలో చీమకుర్తి పోలీస్ స్టేషన్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహం ఎదుట నిరసన కార్యక్రమం జరిగింది. ఈసందర్భంగా వక్తలు మాట్లాడుతూ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి మీద దాడి జరిగితే ఇంతవరకు రాష్ట్రపతి గాని, దేశ ప్రధాని, హోం మంత్రి స్పందించకపోవడం మనరాష్ట్రంలో అధికార, ప్రతిపక్ష నాయకుడు స్పందించకపోవడం దుర్మార్గం అన్నారు. ఈ కార్యక్రమం లో ఎం.ఆర్.పి.ఎస్.నాయకులు బొక్క దేవిడ్ రాజు, ఇత్తడిరవి,-ప్రజా కళామండలి ప్రసాద్, కెయన్పియస్ నాయకులు పి.కొండలు, జి.పోతురాజు, డి.నరసింహారావు, తిరుపతి, వేమా బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## ముందస్తు భద్రతా చర్యలో డాగ్ స్వ్కాడ్ తనిఖీ

మార్కాపురం రూరల్, మేజర్‌న్యూస్: ప్రకాశం జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ముందస్తు భద్రతా చర్యలో భాగంగా బుధవారం మార్కాపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ సుబ్బారావు తమ సిబ్బందితో పట్టణ, రూరల్ సబ్ ఇన్స్పెక్టర్లు కలిసి దేవాలయము, మార్కాపురం రైల్వే స్టేషన్ పలు ప్రదేశాలలో డాగ్ స్క్వాడ్‌తో కలిసి తనిఖీలు నిర్వహించారు.



## తహసిల్దార్ ను సన్మానించిన బిజెపి నాయకులు

పొదిలి, మేజర్‌న్యూస్: ఒంగోలు రిమ్స్ ఆడిటోరియంలో జిల్లా కలెక్టర్ రాంబాబు చేతుల మీదుగా స్వచ్ఛ్ ఆంధ్ర – స్వర్ణాంధ్ర అవార్డు అందుకున్న తహసిల్దార్ ఎం.వి.కృష్ణారెడ్డిని బుధవారం స్థానిక తాసిల్దార్ కార్యాలయంలో మండల బిజెపి నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి పూలమాలలు వేసి శాలువాలు కప్పి ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజలకు స్వార్థంగా సేవలందిస్తున్న తహసిల్దార్ ఎండి కృష్ణారెడ్డి భవిష్యత్తులో మరెన్నో అవార్డులు అందుకోవాలని ఆకాంక్షించారు.కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి బెల్లంకొండ విజయలక్ష్మి, మండల అధ్యక్షుడు దోర్నాల రమణారెడ్డి, పట్టణ అధ్యక్షుడు యుద్ధం మహేష్, ప్రధాన కార్యదర్శి ఎస్.డి. ఖాదర్ బాషా, సీనియర్ నాయకులు మాగులూరి రామయ్య, ఉపాధ్యక్షుడు నూతక్కి నాగేశ్వరరావు, సీనియర్ నాయకుడు ఆకుపాటి లక్ష్మణ్, యువమోర్చా అధ్యక్షుడు ఎస్.కే. రఫీ తదితరులు పాల్గొన్నారు. తొలుత మండలంలోని కొన్ని ప్రజా సమస్యలను తహసిల్దార్‌కు వివరించారు. ముఖ్యంగా పట్టణంలోని టైలర్స్ కాలనీలో రాములవారి గుడికి ప్రభుత్వం కేటాయించిన స్థలం ఆక్రమణలకు గురైందన్నారు. ఆ ప్రాంతంలో హిందూ మతానికి చెందిన ప్రజలు అధికంగా నివసిస్తుండగా, వారికి ఒక దేవాలయం లేకపోవడంతో, ఆ స్థలాన్ని తిరిగి గుడి నిర్మాణం కోసం కేటాయించాలని బెల్లంకొండ విజయలక్ష్మి, బిజెపి నాయకులు తహసిల్దార్ దృష్టికి తీసుకెళ్లారు. అందుకు సానుకూలంగా స్పందించిన తాసిల్దార్ సమస్యపై సంబంధిత అధికారులతో చర్చించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.



## పిల్లల భవిష్యత్తు మా బాధ్యత

### విద్యార్థుల ఆహార నాణ్యతపై ఏఎంసీ చైర్మన్ యారవ ఆకస్మిక తనిఖీ

పామూరు, మేజర్‌న్యూస్: పిల్లల భవిష్యత్తు మా బాధ్యత అని కనిగిరి ఏఎంసీ చైర్మన్ యారవ రమా శ్రీనివాస్ అన్నారు. మండలంలోని పడమర కట్టకిందపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజన నాణ్యతను పరిశీలించి పాఠశాలలో శుభ్రమైన వంటశాల, మంచి నీరు, పోషకాహారం ఉండేలా వంట సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. చిన్నారుల ఆరోగ్యం విషయంలో ఎటువంటి రాజీకి తావు ఇవ్వకూడదన్నారు. పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు పిల్లల భవిష్యత్తుపై మరింత బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. చిన్నారులతో స్వయంగా మాట్లాడి వారి అభిప్రాయాలు కూడా తెలుసుకున్నారు.

## ఐదుగురు కోడిపందాల రాయుళ్లు అరెస్ట్

టంగుటూరు, మేజర్‌న్యూస్: జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు ఎస్సై వి.నాగమల్లేశ్వరరావుకు రాబడిన సమాచారం మేరకు పోలీస్ సిబ్బందితో కలిసి వల్లూరు గ్రామంలోని చాకలి కుంట వద్ద కోడిపందాలు ఆడుతున్న స్థావరంపై దాడి చేసినట్లు పోలీసులు తెలిపారు. ఈ సమయంలో ఐదు మంది కోడిపందాల రాయుళ్లను అరెస్టు చేసి వారి వద్ద నుండి ఒక కోడి, రూ.5601 నగదును స్వాధీనం చేసుకున్న పోలీసులు తెలిపారు. మండలంలో పేకాట, కోడి పందాలు, ఇతర అసాంఘిక చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ వి.నాగమల్లేశ్వరరావు హెచ్చరించారు. చట్ట వ్యతిరేక కార్య కార్యకలాపాల గురించిన సమాచారం తెలిస్తే టోల్ ఫ్రీ నెంబర్ 112కు కాల్ చేసి సమాచారం అందించాలని ప్రజలకు ఎస్ఐ నాగమల్లేశ్వరరావు తెలిపారు.

## భూముల రీసర్వేపై నేడు గ్రామసభ :తహశీల్దార్

సిఎస్‌పురం, మేజర్‌న్యూస్: భూముల రీసర్వేకు సంభందించి గురువారం ఉదయం మండలంలోని పెదరాజుపాలెం పంచాయతీ పరిధిలోని నలజనంపాడు రెవెన్యూ గ్రామానికి సంభందించి గ్రామసభ నిర్వహిస్తున్నట్లు మండల తహశీల్దార్ షేక్ మహమ్మద్ హుస్సేన్ ఒకప్రకటనలో తెలిపారు. ఈసందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ నలజనంపాడు రెవెన్యూ పరిధిలో జరిగిన రీసర్వే ఓఎల్ఆర్ తుదిజాబితా పబ్లికేషన్ మీద గురువారం ఉదయం సుమారు 11గంటలకు రైతులతో గ్రామసభ నిర్వహిస్తామని సదరు గ్రామసభకు నలజనంపాడు రెవెన్యూ పరిధిలో భూములు కలిగిన రైతులు భూములకు సంభందించిన రీసర్వేలో రికార్డులను పరిశీలించుకుని ఏవైనా అభ్యంతరాలు ఉంటే తెలియజేయాలని భూములకు సంబంధించిన పత్రాలను తీసుకురావాలని తహశీల్దార్ మహమ్మద్ హుస్సేన్ రైతులకు సూచించారు.

## కాశి నాయన గుడిలో అన్న వివరణ



గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని వెలసి ఉన్న శ్రీ శ్రీ భగవాన్ కాశీనాయన ఆశ్రమంలో పూజా కార్యక్రమాల్లో భాగంగా కాశి నాయనకు అభిషేకం చేశారు. పాల్గొన్న భక్తులకు ముడియం సుబ్బారెడ్డి జ్ఞాపకార్థం వారి ధర్మపత్ని రామలక్ష్మమ్మ కుమారుడు కిరణ్ కుమార్ రెడ్డి పేదలు కాశినాయన దర్శనార్థం వచ్చినవారికి అన్న వితరణ ఏర్పాటు చేశారు. ప్రతి బుధవారం అన్న వితరణ కోసం దాతలు ముందుకు రావాలని శ్రీ శ్రీ భగవాన్ కాశిరెడ్డి నాయన అన్న వితరణ సేవాశ్రమం కమిటీ వారు ఆర్ట్ ఆఫ్ లివింగ్ యోగా టీచర్ బియస్ నారాయణరెడ్డి సంఘ సేవకులు పాలుగుల్ల కాశిరెడ్డి విశ్రాంత సూపరిండెంట్ పూనూరు హనుమంత రెడ్డి, స్వయం సేవకులు పంట శివమల్లారెడ్డి రెడ్డి మల్లారెడ్డి కోరారు. కమిటీ తరఫున ముడియం రామలక్ష్మకు కాశినాయన ఫోటో అందజేసి ఘనంగా కమిటీ వారు సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాశినాయన భక్తులు పాల్గొన్నారు.

నేటి దినపత్రిక సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల

## బాపట్ల రహదారులకు మహర్దశ

- నూతన రోడ్లకు 14.45 కోట్లు మంజూరు
- ఫలించించిన ఎమ్మెల్యే నరేంద్ర వర్మ రాజు కృషి



బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల నియోజకవర్గంలో మరమ్మత్తులకి గురైన నాలుగు రోడ్ల నూతన నిర్మాణానికి కూటమి ప్రభుత్వం నిధులు మంజూరు చేయడంపై ఎమ్మెల్యే నరేంద్ర వర్మ రాజు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నూతన రోడ్లకు 14.45 కోట్లు కూటమి ప్రభుత్వం మంజూరు చేయడంతో ఎమ్మెల్యే మీడియతో మాట్లాడారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ బాపట్ల మండలంలోని కర్లపాలెం నుండి పెదపులుగు వారి పాలెం రోడ్డుకి 4 కోట్ల 75 లక్షలు అదేవిధంగా మాచవరం నుండి అల్లూరు రోడ్డుకి 6 కోట్ల రూపాయలు, చందోలు బ్రిడ్జ్ నుండి అల్లూరు బ్రిడ్జి వరకు 3 కోట్లు, చందోలు నుండి ఇంటూరు వరకు 1 కోటి రూపాయలు నిధులు మంజురు చేయడం జరిగిందన్నారు. ఇది ప్రజా ప్రభుత్వం అనడానికి ఇంతకంటే నిదర్శనం ఏముందని ఎమ్మెల్యే అన్నారు.



## జిల్లా స్థాయి టాలెంట్ టెస్ట్‌కు వేముల విద్యార్థులు ఎంపిక

ముండ్లమూరు, మేజర్‌న్యూస్: జిల్లా స్థాయిలో జరిగే టాలెంట్ టెస్ట్‌కు వేముల పాఠశాలలో చదువుతున్న అన్నపురెడ్డి లావణ్య గుంటుపల్లి ప్రసూన ఎంపికయ్యారు. అంతర్జాతీయ అంతరిక్ష పరిశోధనా వారోత్సవాలు సందర్భంగా ముండ్లమూరు మండల పరిధిలో ఉన్న అన్ని హైస్కూల్ విద్యార్థులకు ముండ్లమూరు హైస్కూల్‌లో అంతరిక్ష పరిజ్ఞానం గురించి టాలెంట్ టెస్ట్ సినియర్ 9.10 తరగతుల, జూనియర్ 6, 7, 8 తరగతులు 2 విభాగలలో నిర్వహించగా వేముల హైస్కూల్ విద్యార్థులు,అన్నపురెడ్డి లావణ్య గుంటుపల్లి వేదన ప్రసూన మండల స్థాయిలో 2 విభాగలలో వేముల హైస్కూల్ విద్యార్థులే విజేతలుగా నిలిచారని తెలిపారు.వీరు ఒంగోలులో జిల్లా స్థాయిలో జరిగే టాలెంట్ టెస్ట్ లో పాల్గొంటారని మండల విద్యాశాఖాధికారి షేక్ కాలేషావలి తెలిపారు. వేముల హైస్కూల్ హెచ్.యం తాన్యని, సోషల్ అసిస్టెంట్ మూఢవత్ శ్రీను నాయక్‌ని గ్రామస్తులు, ఉపాధ్యాయులు అభినందించారు.

# పిపిని వక్రీకరించడం బాధ్యతారాహిత్యం: గొట్టిపాటి లక్ష్మి



దర్శి, మేజర్‌న్యూస్: విశాఖపట్నంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే ఒకేఒక్క ఉద్దేశంతోనే వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జగన్‌మోహన్ రెడ్డి విశాఖ పర్యటనను ప్లాన్ చేశారని దర్శి టిడిపి ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ ధ్వజమెత్తారు. ప్రజల సమస్యల కంటే రాజకీయ హడావుడి సృష్టించడమే ఈ పర్యటన అసలు ఉద్దేశమని ఆమె విమర్శించారు. బుధవారం ఈ మేరకు విడుదల చేసిన ప్రకటనలో వైద్య కళాశాలలపై జగన్, వైకాపా విమర్శలు, రాద్ధాంతంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ రెడ్డి పీపీపీ (పబ్లిక్ ప్రైవేట్ పార్ట్నర్‌షిప్) విధానం, ప్రైవేటీకరణ మధ్య తేడా కూడా తెలియక అబద్ధప్రచారం చేస్తున్నారని వ్యాఖ్యానించారు. వైద్య విద్యలో నాణ్యత పెంచి, మరింత సౌకర్యాలను ప్రజలకు అందించే ఉద్దేశ్యంతో ప్రభుత్వం తీసుకొస్తున్న పీపీపీ విధానాన్ని, రాజకీయ ప్రయోజనాల కోసం వక్రీకరించడం బాధ్యతారా హిత్యమని ఆయన అన్నారు. పీపీపీ విధానంలో ఏర్పాటు కానున్న కళాశాలల్లో సీట్లు, ఫీజులు పూర్తిగా ప్రభుత్వ నియంత్రణలోనే ఉంటా యని, ప్రజల ప్రయోజనాలకు విరుద్ధంగా ఏ అంశమూ ఉండదన్నారు. అయినప్పటికీ జగన్ రెడ్డి ఈ నిజాలు తెలిసీ కావాలనే వైద్య కళాశా లలపై అబద్ధప్రచారం చేస్తున్నారని పేర్కొన్నారు. జగన్ ప్రభుత్వం ఐదేళ్ల పాలనలో ఒక్క ప్రాజెక్టు కూడా విశాఖకు తీసుకు రాలేదని గుర్తుచేసిన ఆమె, అధికారంలో ఉన్నప్పుడు పట్టించుకోని విశాఖపై ఇప్పుడు చూపిస్తున్న హఠాత్తు ఆసక్తి రాజకీయ స్వార్థమేనని అన్నారు. విశాఖను కూటమి ప్రభుత్వం అభివృద్ధి చేస్తున్న తీరు ఓర్చుకోలేక జగన్ రెడ్డి చిచ్చు రేపాలనే కుట్రలు చేస్తున్నారని మండి పడ్డారు.

# జిఎస్టీ పన్నుల తగ్గింపుతో ప్రజలకు మేలు: కలెక్టర్ వినోద్‌కుమార్



పిట్లవారిపాలెం, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని చందోలు నీలి బంగారయ్య జిల్లా పరిషత్ స్కూల్ నందు వస్తు సేవ పన్ను తగ్గింపుతో ఉత్పత్తులు పెరిగి, ప్రజల జీవనం ప్రమాణాలు మెరుగుపడతాయని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్ తెలిపారు. సూపర్ జిఎస్టి-సూపర్ సేవింగ్స్ పై పిట్టలవానిపాలెం మండలం చందోలు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం అవగాహన కార్యక్రమం జరిగింది. విద్యార్థులకు నిర్వహించిన వక్తృత్వ పోటీలలో విజేతలుగా నిలిచిన పఠాన్ ఆయేషా తపశాంకు ప్రథమ బహుమతి లభించగా, సుమియా కౌశిక్‌కు ద్వితీయ బహుమతి, తృతీయ బహుమతిని రేష్మానిషా అందుకున్నారు. విద్యార్థులు కష్టపడి బాగా చదవాలి, ఉన్నత లక్ష్యాలను ఎంచుకుని వాటి సాధన వైపు సాగాలని కలెక్టర్ చెప్పారు. విద్యార్థులు సామాజిక స్పృహతో ఎదగాలన్నారు. ప్రజలకు సేవ చేయాలంటే ప్రభుత్వ ఉద్యోగంతోనే వీలుపడుతుంద న్నారు. ప్రభుత్వంలో ఉన్నతాధికారి ఉద్యోగాన్ని సాధించడమే మీ గమ్యం కావాలన్నారు. ఈ కళాశాలలోని విద్యార్థులంతా గ్రూప్-1 అధికారులు కావాలని ఆయన ఆకాంక్షించారు. సబ్జెక్టులపై అవగాహన పొందుతూ ఇష్టంతో చదివితే విద్యలో ఉన్నత శిఖరాలను అధిరోహించగలరన్నారు. చదువు పూర్తవుతుండగానే ఉన్నత శిఖరాలను అధిరోహించడానికి ప్రణాళికలు రూపొందించుకోవాలన్నారు. తాను పదో తరగతిలో 580 మార్కులతో కర్ణాటక రాష్ట్రంలో ఐదవ ర్యాంకు సాధించానని తన అనుభవాలను కలెక్టర్ పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో వాణిజ్య పన్నుల శాఖ సహాయ కమిషనర్ జి.గ్లోరికుమారి, నోడల్ ఆఫీస్ గౌరీదేవి, కళాశాల ప్రధానాచార్యులు ఆదిలక్ష్మి, ఉప ప్రధాన ఆచార్యులు సుబ్బారావు, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయ నాయకులతో కలిసి ఈవీఎం గోదామును తనిఖీ



సూర్య ప్రతినిధి బాపట్ల, మేజర్‌న్యూస్: జిల్లాకు సంబంధించి ఎలెక్ట్రానిక్ ఓటింగ్ యాంత్రాములు భద్రపరిచిన గోదామును వద్ద 24 గంటలు పటిష్టమైన భద్రత ఉంటుందని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి. వినోద్ కుమార్ పేర్కొన్నారు. బుధవారం జిల్లా రెవిన్యూ అధికారి, ఇంచార్జి జాయింట్ కలెక్టర్ గంగాధర్ గౌడ్, వివిధ రాజకీయ పార్టీల నాయకులతో కలసి స్థానిక మార్కెట్ యార్డ్ ఆవరణలో భద్రపరిచిన ఈవీఎంల గోదామును జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఎన్నికల సంఘం ఆదేశాలు, మేరకు ప్రతి మూడు నెలకి ఒక్కసారి గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల నాయకులతో కలిసి జిల్లా కలెక్టర్ ఈవీఎంల గోదాములను తనిఖీ చేయవలసి ఉంటుందని తెలిపారు. ఈ సందర్భంగా రాజకీయ పార్టీల నాయకుల సమక్షంలో గోదామును ఓపెన్ చేసి గోదాము లోపల భద్రపరిచిన ఈవీఎం యంత్రాలు బియులు, సియులు, వివి ప్యాట్‌లను, క్షుణ్ణంగా పరిశీలన అనంతరం మళ్ళీ రాజకీయ పార్టీల నాయకులు సమక్షంలో ఈవీఎం గోదాములను క్లోజ్ చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బాపట్ల ఆర్డీఓ.పి.గ్లోరియా, తహశీల్దార్ సలీమా షేక్, కలెక్టరేట్ డి.సెక్షన్ ఎలెక్షన్ పర్యవేక్షకులు సఫీ అహ్మద్, ఎలెక్షన్ డిటి శ్రీనివాలు, ఎలక్షన్ సెల్ నుంచి ప్రశాంత్, దుర్గ, బిజెపి నుంచి జిల్లా జనరల్ సెక్రటరీ కె.వి.రామకృష్ణ, బిఎస్‌పి నుంచి జి.రాజారావ్, సిపియం నుంచి జిల్లా కార్యదర్శి సిహెచ్.గంగయ్య, తెలుగుదేశం పార్టీ నుంచి రాష్ట్ర మైనార్టీ సెల్ కార్యదర్శి ఎస్.కె.ఫారీద్ మస్తాన్, వైఎస్సార్ పార్టీ నుంచి మాల్యాద్రి, ఆమాద్మీ పార్టీ నుంచి జిల్లా అధ్యక్షుడు అట్ల బాలాజీ రెడ్డి, జనసేన పార్టీ నుంచి విజయ్ మాధురి, తదితరులు పాల్గొన్నారు.

# సబ్ డివిజన్‌లో రాక్సీ పోలీసు డాగ్‌తో తనిఖీలు





మార్కాపురం, మేజర్‌న్యూస్: ప్రకాశం జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు మార్కాపురంలోని ఆర్టీసీ బస్టాండ్ , రైల్వే స్టేషన్, కంభం బస్టాండ్ సెంటర్, దోర్నాల బస్టాండ్ సెంటర్ తో పాటు చెన్నకేశవ స్వామి టెంపుల్, మార్కెట్ సెంటర్ పరిసర ప్రాంతాలలో రాక్సీ డాగ్‌తో బుధవారం విస్తృతంగా పోలీసు సిబ్బంది తనిఖీలు నిర్వహించడం జరిగినది. బస్టాండ్ లోపల ప్రదేశంలో ప్రయాణీకుల బ్యాగులను తనిఖీలు చేశారు. అంతేకాకుండా అనుమానం వచ్చిన ప్రయాణికుల బ్యాగ్‌లను ఒపెన్ చేయించి తనిఖీలు చేశారు.ప్రయాణికులను కూడా తనిఖీలు చేయడంతోపాటు అనుమానం వచ్చిన ప్రయాణికుల అధార్ కార్డు పైన అడ్రస్ ను పరిశీలించి వారి వివరాలు అడిగి తెలుసుకున్నారు. మరోవైపు బస్టాండు బయట గుమ్మి కూడి ఉన్న యువకుల వద్ద నుండి అక్కడ నుండి పంపి వేయడం జరిగింది. అనుమానం వచ్చిన వారి వద్ద నుండి ఫింగర్ ప్రింట్స్ తీసుకోవడం జరిగింది. ఇదిలా ఉంటే బస్టాండ్‌లో ఉన్న పార్సిలు సర్వీసు సెంటర్‌ను తనిఖీ చేశారు. పోలీసు నిబంధనలకు విరుద్ధంగా వచ్చే పార్సిలను తీసుకొవద్దని అలాంటి మీ దృష్టికి వస్తే వేంటనే స్థానిక పోలీసు వారికి సమాచారం ఇవ్వాలని అక్కడ ఉన్న సిబ్బందికి సూచించడం జరిగినది.మరోవైపు సమీపంలో ఉన్న చెన్నకేశవ స్వామి ఆలయం వద్ద పరిసర ప్రాంతాలను రాక్సీ డాగ్‌తో జల్లెడ పట్టారు.దేవాలయాల పరిసరాలలో అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడిన వారిపై చర్యలు తప్పవంటూ.. హెచ్చరించారు. మార్కెట్ సెంటర్‌లోని ప్రాంతంలోని పరిసరాలను పూర్తిగా పరిశీలించడం జరిగింది. అక్కడ ఉన్న ప్రజలతో వారు ఇంట్రాక్ట్ అయ్యారు.ఇతర ప్రాంతాల నుండి అనేక మంది మార్కెట్ సెంటర్‌కు వివిధ పనులపై వస్తుంటారని ప్రతి ఒక్కరూ మర్యాదగా వ్యవహరించాల న్నారు. ఎవరైనా మార్కెట్ సెంటర్ కు వస్తున్నవారి పట్ల తప్పుగా వ్యవహరిస్తే తోకలు కత్తిరిస్తామని హెచ్చరించారు. రైల్వేస్టేషన్ పరిసర ప్రాంతంలో రాక్సీ డాగ్‌తో తనిఖీలు చేసి ప్రయాణికుల బ్యాగ్‌లను తనిఖీలు చేశారు. ఈ తనిఖీలలో మార్కాపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ సుబ్బారావు, మార్కాపురం ఎస్ఐ సైదు బాబు, మార్కాపురం రూరల్ ఎస్సై అంకమ్మరావు, డాగ్ హ్యాండ్లర్ వెంకటేశ్వర్లు సిబ్బంది పాల్గొన్నారు.

# ముప్పై ఏళ్ల సమస్యకు పరిష్కారం

## గొట్టిపాటి లక్ష్మికి కృతజ్ఞతలు తెలిపిన కట్టుబడివారి పాలెం ప్రజలు





దర్శి, మేజర్‌న్యూస్: మండలంలోని దేవవరం పంచాయతీ కట్టుబడివారి పాలెం గ్రామంలో 30 ఏళ్లుగా తీరని సమస్యకు దర్శి తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి పరిష్కారం చూపారు. గ్రామంలో ఇళ్ల మధ్య నుండి, ఇళ్ళ మీద నుండి వెళుతున్న 11 కె.వి హై టెన్షన్ విద్యుత్ వైర్లతో గ్రామస్తులు ఏళ్ల తరబడి సమస్యను ఎదుర్కొంటున్నారు. విద్యుత్ వైర్లతో ఎప్పుడు ఏ క్షణాన ఏమవుతుందో అనే భయంతో గత 30 ఏళ్లుగా గడిపినట్లు గ్రామస్తులు చెబుతున్నారు. ప్రభుత్వాలు మారినా, ఎంతమంది నాయకులకు గ్రామంలోని విద్యుత్ వైర్ల సమస్యను తెలియజేసినా పట్టించుకున్న దాఖలాలు లేవని గ్రామస్తులు తెలిపారు. గ్రామ టిడిపి జనసేన బిజెపి నాయకుల సహకారంతో, తెలుగుదేశం పార్టీ నాయకులు సానె సుబ్బయ్య ఆధ్వర్యంలో విద్యుత్ వైర్ల సమస్యను డాక్టర్ గొట్టిపాటి లక్ష్మికు తెలియజేశామని, వెంటనే ఆమె స్పందించి సంబంధిత అధికారులతో మాట్లాడి, కట్టుబడి వారి పాలెం విద్యుత్ వైర్ల సమస్యకు శాశ్వత పరిష్కారం చూపారన్నారు. డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి లలిత్ సాగర్‌ల కృషితో టిడిపి నాయకులు సానె సుబ్బయ్య, నానాబాల అంకయ్య, సానె గణపతి, సంగటి వెంకటేశ్వర్లు, గనికల బాలగురవయ్య, మాదాసు రామాంజనేయులు, సానె ఆదినారాయణలు దగ్గరే ఉండి పనులు చేయించారని, గ్రామంలో 30 ఏళ్ల విద్యుత్ వైర్ల సమస్యకు పరిష్కారం దొరికిందంటూ గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. సమస్య పరిష్కరించిన డాక్టర్ లక్ష్మీ దంపతులకు కట్టుబడి వారి పాలెం ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

# హౌసింగ్ స్కీంలో ఇళ్ల నిర్మాణాలు వేగంగా జరిగేలా పర్యవేక్షించాలి



## జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు అధికారులకు ఆదేశం

ఒంగోలు, మేజర్‌న్యూస్: హౌసింగ్ స్కీములో ఇళ్ల నిర్మాణాలు వేగంగా జరిగేలా పర్యవేక్షించాలని జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు అధికారులను ఆదేశించారు. హౌసింగ్ స్కీముపై బుధవారం అధికారులతో ప్రకాశం భవనంలోని తన చాంబర్లో ఆయన ప్రత్యేకంగా సమీక్షించారు. పిఎంఏవై (అర్బన్-రూరల్), పి.ఎం జన్ మన్ పథకాల క్రింద జిల్లాలో మంజూరైన ఇళ్ళు, నిర్మాణం పూర్తి, పురోగతిలో ఉన్నవి, ఇంకా ప్రారంభం కానివి, స్థానిక పరిస్థితులపై నియోజకవర్గాల వారీగా కలెక్టర్ ఆరా తీశారు. హౌసింగ్ పిడి పి. శ్రీనివాస ప్రసాద్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఆ వివరాలను వివరించారు. పూర్తయిన నిర్మాణ దశలను బట్టి ప్రభుత్వం వెంటనే బిల్లులు విడుదల చేస్తున్నందున లబ్ధిదారులందరూ త్వరగా పూర్తి చేసుకునేలా నిరంతరం పర్యవేక్షించాలని కలెక్టర్ దిశా నిర్దేశం చేశారు. దీపావళి నాటికి మూడు లక్షల ఇళ్లు పూర్తి కావాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టగా, ప్రకాశం జిల్లాకు 8839 టార్గెట్ ఇచ్చినట్లు పిడి తెలిపారు. దీనిపై కలెక్టర్ స్పందిస్తూ ఈ లక్ష్యాన్ని పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలని, హౌసింగ్ స్కీములో ఆప్షన్ -3 క్రింద లబ్ధిదారులుగా ఉన్నవారికి కూడా కాంట్రాక్టర్లు త్వరగా ఇళ్లు నిర్మించేలా పర్యవేక్షించాలని కలెక్టర్ చెప్పారు. స్పష్టమైన పురోగతి లేకపోతే బాధ్యులపై చర్యలు తీసుకుంటానని కలెక్టర్ హెచ్చరించారు. ఈ సమావేశంలో హౌసింగ్ ఈ.ఈలు, డి.ఈ.ఈలు, ఇతర అధికారులు పాల్గొన్నారు.



# జిల్లా కలెక్టర్ రాజాబాబును కలిసిన రామాంజనేయులు

ఒంగోలు, మేజర్‌న్యూస్: జిల్లా కలెక్టర్ పి.రాజాబాబును జిల్లా బాలల సంక్షేమ కమిటీ ఛైర్మన్ వేము రామాంజనేయులు కలిశారు. ప్రకాశం భవనంలో కలెక్టర్ కార్యాలయంలో బుధవారం మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా పిల్లల రక్షణ, సంరక్షణ, పునరావాసం, సంక్షేమం, దత్తత పక్రియ, ఫోస్టర్ కేర్, ఆఫ్టర్ కేర్, చిల్డ్రన్ కేర్ ఇన్స్టిట్యూషన్, బెంచ్ కార్యక్రమాల గురించి జువెనైల్ జస్టిస్ యాక్ట్ -2015, రోల్ మోడల్ -2016 మరియు వాత్సల్య మిషన్ గైడ్‌లైన్స్ -2023 గురించి వివరించారు.

# విద్యతోనే అభివృద్ధి సాధ్యం : జేసి గోపాలకృష్ణ

## ఘనంగా డా. సర్వేపల్లి రాధాకృష్ణన్ ఉత్తమ ఉపాధ్యాయ ప్రతిభా పురస్కారాల ప్రధానోత్సవం

## 'అందరూ చదవాలి - అందరూ ఎదగాలి' అనే లక్ష్యంతోనే సేవలు - డా. చాపల వంశీకృష్ణ





కొత్తపట్నం, మేజర్‌న్యూస్ : విద్యతోనే అభివృద్ధి సాధ్యమని, అలాంటి విద్యాభివృద్ధికి కృషి చేస్తున్న డాక్టర్ చాపల వంశీకృష్ణ దంపతుల సేవలు స్ఫూర్తిదాయకమని జిల్లా సంయుక్త కలెక్టర్ రోణంకి గోపాలకృష్ణ అన్నారు. బుధవారం సాయంత్రం కొత్తపట్నం జిల్లా పరిషత్ హై స్కూల్‌లో కొత్తపట్నం మండల స్థాయి గురుపూజోత్సవ వేడుకలు, 10వ డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ ఉత్తమ ఉపాధ్యాయ ప్రతిభా పురస్కారాల మహోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. డాక్టర్ చాపల వంశీ కృష్ణ సహకారంతో ఒంగోలు శ్రీరామ్ మల్టీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, కొత్తపట్నం శ్రీరామ్ ఎడ్యుకేషనల్ సొసైటీ, కొత్తపట్నం మండలం విద్యాశాఖ ఆధ్వర్యంలో జరిగిన ఈ గురుపూజోత్సవ కార్యక్రమంలో కొత్తపట్నం జిల్లా పరిషత్ హైస్కూల్, శ్రీవాణి విద్యానికేతన్ స్కూల్‌లోని ఉపాధ్యాయులు అందరూ కొత్తపట్నం మండలంలోని ఎంపిక చేసిన పాఠశాలల ఉపాధ్యాయులు 120మందిని ఈ సందర్భంగా ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా డాక్టర్ చాపల వంశీకృష్ణ మాట్లాడుతూ 'అందరూ చదవాలి - అందరూ ఎదగాలి' అనే ఉద్దేశంతో గ్రామంలో విద్యాభివృద్ధి కోసం 2015 నుండి వివిధ విద్య సంబంధిత కార్యక్రమాలను చేపట్టడం జరిగిందని వివరించారు. జిల్లా ఉప విద్యాశాఖాధికారి చంద్రమౌళేశ్వరరావు మాట్లాడుతూ గ్రామంలో డాక్టర్ చాపల వంశీకృష్ణ దంపతులు విద్యాభివృద్ధికి చేస్తున్న సేవలు ప్రశంసనీయమన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీరామ్ ఎడ్యుకేషనల్ సోసైటీ కరస్పాండెంట్ చాపల కోటేశ్వరరావు, డాక్టర్ చాపల శాంతకుమారి, కొత్తపట్నం మండలం ఎమ్మార్వో కె.శాంతి కుమారి, కొత్తపట్నం ఎంఈఓ తులసి కుమారి, పద్మావతి, హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావు, శ్రీవాణీ విద్యానికేతన్ ఉపాధ్యాయులు, విద్యార్థులు, శ్రీరామ్ హాస్పిటల్ జనరల్ మేనేజర్ డాక్టర్ కొప్పోలు సౌమిత్ర పల్లవ్, మార్కెటింగ్ మేనేజర్ ఖాసిం సైదా, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ గోపి, అనిల్ రజనీకాంత్, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

# తహసీల్దార్ కార్యాలయానికి కాంప్యూటర్ ప్రింటర్ బహూకరించిన సాయి బాబా



మద్దిపూడి, మేజర్‌న్యూస్: విద్యా కమిటీ చైర్మన్ ఉప్పు సాయి బాబా స్థానిక తహసిల్దార్ కార్యాలయానికి కంప్యూటర్ ప్రింటర్ ను బహుకరించారు. ఆ మేరకు బుధవారం తాసిల్దార్ జనార్ధన్ ఆర్ ఐ రాజశేఖర్ లకు ప్రింటర్ ను ఆయన అందజేశారు. తాసిల్దార్ కార్యాలయానికి కంప్యూటర్ ప్రింటర్ను అందజేసిన సాయిబాబాకు తాసిల్దార్ జనార్ధన్ ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో మద్దిపూడి సొసైటీ ప్రెసిడెంట్ యర్ర మోతు శ్రీనివాసులు,టిడిపి జిల్లా అధికార ప్రతినిధి రేగుల వీరనారాయణ,మాజీ మండల తెలుగుదేశం పార్టీ కన్వీనర్ చెరెడ్డి నర్సారెడ్డి,మండల మాజీ వైస్ ఎంపీపీ గొంటు హనుమారెడ్డి, ఉప్పు రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

# క్విస్ కళాశాలలో అంతరిక్ష వారోత్సవాలు ప్రారంభం

-సతీశ్ ధావన్ స్పేస్ సెంటర్, ఇస్రో సంయుక్త నిర్వహణ

-ముఖ్యఅతిథిగా షార్ డైరెక్టర్ పద్మ కుమార్, ఆకట్టుకున్న అంతరిక్ష ప్రదర్శన






ఒంగోలు, మేజర్‌న్యూస్: సతీశ్ ధావన్ స్పేస్ సెంటర్ షార్ శ్రీహరికోట, ఇస్రో, క్విస్ ఇంజనీరింగ్ కళాశాల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రపంచ అంతరిక్ష వారోత్సవాల ప్రారంభ కార్యక్రమం బుధవారం ఘనంగా నిర్వహించారు. ఒంగోలులోని క్విస్ ఇంజనీరింగ్ కళాశాలలో అంతరిక్ష వారోత్సవాలు ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి షార్ డైరెక్టర్ పద్మకుమార్, అసోసియేట్ డైరెక్టర్ ముత్తుచెరియన్, క్విస్ విద్యాసంస్థల ఎగ్జిక్యూటివ్ వైస్ ఛైర్మన్ డాక్టర్ నిడమానూరి గాయత్రి దేవి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన షార్ డైరెక్టర్ పద్మకుమార్ విద్యార్థులకు షార్, ఇస్రో పనితీరును వివరించారు. రాకెట్ లాంచింగ్ గురించి, రాకెట్ లాంచింగ్ ఎలా ప్రారంభం అయ్యింది తదితర అంశాల గురించి చెప్పారు. రానున్న కాలంలో ఇస్రో మరిన్ని ప్రయోగాలు చేస్తోందని, దానికి అంతర్జాతీయంగా ప్రతి ఒక్కరు సహకరిస్తున్నారని చెప్పారు. ఈ ఏడాది లివ్ ఇన్ స్పేస్ కాన్సెప్ట్‌తో వారోత్సవాలు నిర్వహిస్తున్నామని, స్పేస్ ట్రావెల్ ఎలా ఉంటుంది. స్పేస్ టెక్నాలజీకి సంబంధించిన విషయాలను సామాన్యులకు తెలిసే విధంగా కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. క్విస్ ఇంజనీరింగ్ కళాశాలలో విద్యార్థులకు ప్రాజెక్ట్‌లపై ప్రత్యేక శిక్షణ అందిస్తున్నారని, వారు చేసే ప్రాజెక్ట్‌లు ఎంతగానో ఆకట్టుకున్నాయని అభినందించారు.గతంలో క్విస్ కళాశాల యాజమాన్యం అంతరిక్ష వారోత్సవాలు అద్భుతంగా నిర్వహిం చిందన్నారు.

**అలరించిన అంతరిక్ష ప్రదర్శన...**

ప్రారంభోత్సవ కార్యక్రమంలో భాగంగా క్విస్ విద్యార్థులు చేసిన స్వాగత నృత్యం అందరినీ అలరించింది. వారోత్సవాల్లో భాగంగా ఏర్పాటు చేసిన అంతరిక్ష ప్రదర్శన విద్యార్థులను ఆకట్టుకుంది. ఈ సందర్భంగా క్విస్ కళాశాల విద్యార్థులు తయారు చేసిన ప్రాజెక్టులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. అంతరిక్ష ప్రదర్శన చూసేందుకు వివిధ స్కూళ్లు, కాలేజీల నుంచి విద్యార్థులు భారీగా తరలివచ్చారు. దాదాపు 2000 మంది విద్యార్థులు ప్రదర్శనను వీక్షించారు. విద్యార్థులకు నిర్వహించిన క్విజ్ పోటీలు, పెయింటింగ్ పోటీల్లో 100ల మంది పాల్గొని తమ ప్రతిభ కనబరిచారు. ఈ కార్యక్రమంలో క్విస్ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వై.వి. హనుమంతరావు, డీపీఎస్ ఆర్ డైరెక్టర్ డాక్టర్ సుబ్బారావు, సీఎస్‌సీడీఈ డీన్ డాక్టర్ భార్గవ్, వరల్డ్ స్పేస్ వీక్ - 2025 ఒంగోల్ సబ్ కమిటీ ఛైర్మన్ లీలా నాగ శ్రీనివాసరావు, మెంబర్ సెక్రటరీ ఆదిత్య, తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల



## ఎమ్మెల్యే బి.ఎన్‌ను కలిసిన ఫ్యాక్టరీ యజమానుల సంఘం నాయకులు

చీమకుర్తి, మేజర్‌న్యూస్: గ్రానైట్ ఫ్యాక్టరీ యజమానుల సమ్మె ఎనిమిదో రోజు కూడా కొనసాగింది. గ్రానైట్ సీనరేజ్ వసూలు ప్రైవేటు సంస్థకు అప్పగించడంతోపాటు, రాయల్టీ పెరుగుదలకు నిరసనగా గత ఎనిమిది రోజులుగా గ్రానైట్ ఫ్యాక్టరీ యజమానుల సమ్మె బుధవారం కూడా కొనసాగింది. ప్రైవేట్ సంస్థ ఏ ఎంఆర్ ప్రతినిధులతో ఫ్యాక్టరీ యజమానులు మూడుసార్లు జరిపిన చర్చలు విఫలం అయ్యాయి. ఈ నేపథ్యంలో గ్రానైట్ ఫ్యాక్టరీ యజమానుల సంఘాల నాయకులు బుధవారం స్థానిక ఎమ్మెల్యే బిఎన్ విజయ్ కుమార్ ను కలిసి చర్చించారు. ప్రైవేట్ సంస్థ డిమాండ్లను, తమ సమస్యలను విజయకుమార్ కు విన్నవించుకున్నారు. ఫ్యాక్టరీ యజమానులు మరియు కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ప్రైవేట్ సంస్థ మోపుతున్న భారాలు యజమానులు మోయలేని పరిస్థితిలో ఉన్నారని, పరిశ్రమ తీవ్ర ఇబ్బందుల్లో పడే అవకాశం ఉందని యజమానులు తెలిపారు. దానికి స్పందించిన ఎమ్మెల్యే విజయ్ కుమార్ సమస్య పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని, గ్రానైట్ పరిశ్రమను కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గెలాక్సీ గ్రానైట్ ఫ్యాక్టరీ ఓనర్స్ అసోసియేషన్ నాయకులు కాట్రగడ్డ రమణయ్య, మార్వెల్ బుజ్జి, లగడపాటి శ్రీను, ఎర్రగుంట్ల శ్రీనివాసరావు, మలినేని వెంకటేశ్వర్లు, కోడూరి వెంకట్రావు, సిహెచ్ మస్తాన్ రెడ్డి, సుబ్బారావు, తాతినేని శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు.

## 'మంచి ఆరోగ్యం - మంచి విద్య'పై విద్యార్థులకు అవగాహన



ఒంగోలు, మేజర్‌న్యూస్: ప్రపంచ మానసిక ఆరోగ్య వారోత్సవాల సందర్భంగా ఒంగోలు డిఆర్ఆర్ఎం మునిసిపల్ హైస్కూల్ నందు సమగ్ర శిక్ష వారి ఆధ్వర్యంలో 'మంచి ఆరోగ్యం – మంచి విద్య'అనే అంశం పైన మానసిక నిపుణులు కరవది అనిల్ అవగాహన కల్పించారు. మానసిక సంఘర్షణ నుండి బయటపడాలి అంటే మంచి ఆహారం, మంచి వ్యాయామం, చదువు మీద ఏకాగ్రత, లక్ష్యం మీద ఆసక్తి, భవిష్యత్తు పట్ల ఆశ, మంచి సమయపాలన, లక్ష్య సాధన ప్రణాళిక మరియు పట్టుదల వీటన్నిటిని పాటించి భవిష్యత్తులో మంచి విద్యార్థిని విద్యార్థులుగా ఎదగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాల హెడ్ మాస్టర్ వెంకట్రావు, ఇంగ్లీష్ అధ్యాపకులు సిహెచ్‌వి రమణయ్య, బయాలజీ అధ్యాపకులు పివి నారాయణ, వారితో పాటు విద్యార్థిని విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి పై దాడికి నిరసన



పొదిలి, మేజర్‌న్యూస్: సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి గవాయిపై దాడికి నిరసనగా బుధవారం సిపిఐ, ఎంఆర్పిఎస్ ,దళిత, ప్రజా సంఘాలు ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా స్థానిక ఏవీఎం కాంపౌండ్ వద్ద ఉన్న అంబేద్కర్ మరియు జగజ్జీవన్ రామ్ విగ్రహాల వద్ద నిరసన తెలిపారు. గవాయ్ పై దాడికి పాల్పడిన రాకేష్ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇటువంటి దాడులు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని నినాదాలు చేశారు. కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి కేవీ రత్నం, దళిత మహాసభ జిల్లా కార్యదర్శి ధర్నాసి పెద్దన్న, ఎమ్మార్పీఎస్ నాయకులు వేల్పుల సురేష్,అదిములపు రవి,పందిటి ఎసేబు, పత్రా ఆనందరావు,గుడిపాటి ప్రసాద్,మల్లెల శ్యామ్,లాజర్, ఆరోన్ ఎలీషా నాగులు తదితరులు పాల్గొన్నారు.

# రూ.11.80 కోట్లతో అద్దంకి రహదారుల ఆధునీకరణ




### మౌలిక వసతుల కల్పనతో మోడల్ నియోజకవర్గంగా అద్దంకి
### మంత్రి గొట్టిపాటి రవికుమార్ చొరవతో మహర్దశ

అద్దంకి, మేజర్‌న్యూస్: ఇంధన శాఖా మంత్రి గొట్టిపాటి రవికుమార్ ప్రాతినిధ్యం వహిస్తున్న అద్దంకి నియోజకవర్గ పరిధిలో రహదారులకు మహర్దశ పట్టింది. వైకాపా ప్రభుత్వ హయాంలో గోతులతో ప్రయాణాలు నరకంగా మారిన నేపథ్యంలో ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు మంత్రి గొట్టిపాటి కోట్లాది రూపాయలతో నియోజకవర్గంలో మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేస్తున్నారు. పరుచూరు – పెదజాగర్లమూడి – పురిమెట్ల (పీపీపీ) రాష్ట్ర రహదారితో పాటు సింగరకొండ పాలెం నుంచి పెదఅంబడిపూడి వరకు, జె.పంగులూరు నుంచి నిడమానూరు వరకు ఉన్న మేజర్ డిస్ట్రిక్ రహదారులను రూ.11.80 కోట్లతో ఆధునీకరిస్తున్నారు. మంత్రి చొరవతో దీనికి సంబంధించి ప్రభుత్వం బుధవారమే నిధులను విడుదల చేసింది. పీపీపీ రోడ్డుకు రూ.8.80 కోట్లు, మిగిలిన రెండు మేజర్ డిస్ట్రిక్ రోడ్లకు రూ.3 కోట్లు మంజూరు అయ్యాయి. గ్రామాల్లో మెరుగైన వసతులే లక్ష్యంగా మంత్రి గొట్టిపాటి కోట్లాది రూపాయిలతో రోడ్లు, సైడ్ డ్రైనేజ్ కాలువలు, తాగునీటి కోసం వాటర్ ట్యాంక్ లను అందుబాటులోకి తీసుకు వస్తున్నారు. ఒకవైపు ప్రభుత్వ నిధులతో నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తున్నారు. మరోవైపు సీఎం చంద్రబాబు నాయుడు పీ4 పథకానికి అనుగుణంగా తన స్నేహితులు, దాతల సీఎస్ఆర్ నిధుల సహాయంతో రాష్ట్రంలో ఎక్కడాలేని విధంగా ఉన్నత పాఠశాల విద్యార్థినీ, విద్యార్థులు అందరికీ దాదాపు 10 వేలు సైకిళ్ల పంపిణీని లక్ష్యంగా పెట్టుకోవడమే కాకుండా ఇప్పటి వరకు సుమారు 4 వేలకు పైగా సైకిళ్లను పంపిణీ చేశారు. మంత్రి గొట్టిపాటి చేస్తున్న అభివృద్ధి, సేవా కార్యక్రమాలతో మోడల నియోజకవర్గంగా మారుతున్న అద్దంకిని చూసి ప్రజలూ హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# కూటమి ప్రభుత్వంలో రహదారులకు మహర్దశ

### ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ప్రత్యేక కృషి
### రూ.13.80 కోట్లతో ఆర్‌అండ్‌బి రోడ్ల ఆధునీకరణ
### గ్రామీణ ప్రాంతాలకు సులభ రవాణా
### త్వరలో నిర్మాణ పనులకు శంకుస్థాపనలు
### గత ఐదేళ్లు అవస్థల్లో ప్రజలు, వాహనదారులు
### సీఎం చంద్రబాబు, ఎమ్మెల్యే ఏలూరికి కృతజ్ఞతలు



పర్చూరు, మేజర్‌న్యూస్: పర్చూరు నియోజకవర్గ అభివృద్ధి దిశగా ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ప్రత్యేక కృషితో పర్చూరు నియోజకవర్గ రహదారులకు మహర్దశ పట్టింది. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఆర్‌అండ్‌బి మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డిలను పలుమార్లు ఎమ్మెల్యే ఏలూరి స్వయంగా కలిసి రోడ్ల పరిస్థితిని విన్నవించారు. తక్షణమే నిధులు మంజూరు చేయాలని కోరారు. ఎమ్మెల్యే ఏలూరి కృషి ఎట్టకేలకు ఫలించింది. ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు అందించాలన్న లక్ష్యంతో ఆర్ అండ్ బి శాఖ ఆధ్వర్యంలో ప్రధాన రహదారుల ఆధునికరణకు రూ.13.80 కోట్ల నిధులు మంజూరయ్యాయి. ప్రధాన రహదారులు బాపట్ల–పర్చూరు రోడ్డు అభివృద్ధికి రూ.5 కోట్లు, గన్నవరం–మార్టూరు రోడ్డుకి రూ.2.80 కోట్లు, పునూరు–గన్నవరం రోడ్డుకి రూ.3 కోట్లు, మార్టూరు–ద్రోణాదుల రోడ్డుకి రూ.3 కోట్లు మంజూరు అయ్యాయి. ఈ నిధుల మంజూరులో ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ప్రత్యేక కృషి ప్రధాన పాత్ర పోషించిందని అధికారులు పేర్కొన్నారు. వైసిపి గత ఐదేళ్ల పాలనలో రహదారుల పరిస్థితి అధ్వానంగా తయారైంది. కనీస మరమ్మతులు లేక ప్రజలు వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. వర్షాకాలంలో రోడ్లు చెరువుల్లా మారి ప్రజలు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. గంటల తరబడి ప్రయాణం సాగించాల్సిన పరిస్థితి నెలకొంది. ఈ సమస్యను గుర్తించిన ఎమ్మెల్యే ఏలూరి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే పలు సార్లు రహదారి శాఖ మంత్రులు, ఉన్నతాధికారులతో సమావేశమై రోడ్ల అభివృద్ధి కోసం నిధులు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. ఆయన కృషితో ప్రభుత్వం నిధులను ఆమోదించింది.

# జొన్నతాళి అండర్ పాస్ ఎత్తు పెంచండి

### నేషనల్ హైవే అధికారులకు ఎమ్మెల్యే ఏలూరి లేఖ - ఎమ్మెల్యే లేఖను అందజేసిన నాయకులు



పర్చూరు, మేజర్‌న్యూస్: నేషనల్ హైవేపై జొన్నతాళి వద్ద ప్రతిపాదించిన వాహన అండర్‌పాస్ ఎత్తును ప్రాంతీయ రవాణా అవసరాలను పరిగణనలోకి తీసుకుని పెంచాలని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు నేషనల్ హైవే పిడి అనిల్‌కుమార్‌రెడ్డికి సూచించారు. ఈ మేరకు బుధవారం ఎమ్మెల్యే ఏలూరి లేఖను స్థానిక నాయకులు, క్యాంపు కార్యాలయ ప్రతినిధులు పిడికి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఏలూరి నేషనల్ హైవే పిడి అనిల్‌కుమార్‌తో ఫోన్లో మాట్లాడారు. జొన్నతాళి–మార్టూరు ప్రాంతాలు వాణిజ్య రవాణా కేంద్రాలుగా అభివృద్ధి చెందుతున్నాయని ఎమ్మెల్యే ఏలూరి పేర్కొన్నారు. గ్రానైట్, పత్తి, ట్రైలర్లు, లారీలు, బస్సులు తరచుగా ఈ రహదారిలో సంచరిస్తున్నా యని తెలిపారు. ప్రస్తుతం టెండర్ ప్రకారం ప్రతిపాదించిన 4.5 మీటర్ల క్లియరెన్స్ పెద్ద వాహనాలకు సరిపోదని, కనీసం 5.5 మీటర్ల ఎత్తు ఉండేలా డిజైన్ మార్చాలని ఎమ్మెల్యే ఏలూరి కోరారు. అదే రహదారిలోని రాజుపాలెం వద్ద ఉన్న అండర్‌పాస్‌కు 5.5 మీటర్ల ఎత్తు ప్రతిపాదించగా, జొన్నతాళి వద్ద తక్కువ ఎత్తు ఎందుకు ఉందో స్పష్టత ఇవ్వాలన్నారు. భవిష్యత్తు రవాణా అవసరా లను దృష్టిలో ఉంచుకొని నిర్ణయం తీసుకోవాల న్నారు. మార్టూరు నేషనల్ హైవే ఇరువైపులా డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేదని, వర్షాకాలంలో నీటి నిల్వలు ఏర్పడుతున్నాయని, దానిని శాశ్వత పరిష్కారం కింద మెరుగుపరచాలని సూచించారు. మార్టూరు మెయిన్ అండర్పాస్ వద్ద సర్వీస్ రోడ్డును లెవలింగ్ చేయాలని సూచించారు. జొన్నతాళి అండర్‌పాస్ నిర్మాణం వల్ల ప్రమాదాల సంఖ్య తగ్గి, ప్రజలకు రవాణా సౌకర్యం కలుగుతుందని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంటు ఉపాధ్యక్షులు తొండెపు ఆదినారాయణ, సీనియర్ నాయకులు కామేపల్లి హరిబాబు,నగర అధ్యక్షుడు కామినేని జనార్ధన్, తెలుగుదేశం పార్టీ మైనారిటీ సెల్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ షేక్ రజాక్, పెంట్యాల శ్రీను,క్యాంప్ కార్యాలయ ప్రతినిధి ఆవిర్నేని శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.





# అనుమతులు లేకుండా విక్రయాలు జరిపిన వారిపై కఠిన చర్యలు



రేపల్లె, మేజర్‌న్యూస్: ప్రశాంత వాతావరణంలో ప్రజలు దీపావళి పండుగ జరుపుకోవాలని దీనికి పోలీసు యంత్రాంగం ముందస్తు చర్యలు చేపడుతుందని డి.ఎస్.పి ఆవుల శ్రీనివాసరావు అన్నారు. స్థానిక కార్యాలయంలో డిఎస్పి మాట్లాడుతూ జిల్లా ఎస్పీ బి ఉమామహేశ్వరరావు ఆదేశాల ప్రకారం రేపల్లె సబ్ డివిజన్ 11 పోలీస్ స్టేషన్ల పరిధిలో ప్రభుత్వ అనుమతులు లేకుండా నిబంధనలకు విరుద్ధంగా అక్రమంగా టపాసులు నిల్వ ఉంచినా విక్రయించినా అటువంటి వారి పై ప్రేలుడు పదార్థాల చట్టం, ఐపిసి సెక్షన్స్ ప్రకారం చర్యలు తప్పవని హెచ్చరించారు.దీపావళి పండుగ వస్తున్న నేపథ్యంలో బాణసంచా ప్రేలుళ్ళు జరగకుండా అన్ని ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. సబ్ డివిజన్లో దీపావళి మందు గుండు సామాగ్రి స్టోరేజ్ గోడౌన్లు అమ్మకాలు జరిగే ప్రదేశాలను జిల్లా ఎస్పీ ఆదేశాలపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని సూచించారు. ప్రమాదాలకు తావులేకుండా సరైన భద్రతా ప్రమాణాలు పాటిస్తూ విక్రయించాలని విక్రయదా రులకు తెలియజేయాలన్నారు. చట్టం సూచించిన నిబంధనలు పక్కాగా పాటించాలన్నారు. కేటాయిం చిన ప్రదేశాలలోనే దుకాణాలు ఏర్పాటు చేసుకుని టపాసుల విక్రయాలు చేయాలన్నారు. నీరు, ఇసుక, తదితర అగ్నిమాపక సామాగ్రిని తప్పనిసరిగా టపాసుల విక్రయ దుకాణాల్లో సిద్ధంగా ఉంచుకో వాలన్నారు. చిన్న పిల్లలను విక్రయాల పనుల్లో ఉంచుకోరాదన్నారు. లైసెన్స్ లు కల్గిన దుకాణ దారులు మాత్రమే బాణసంచా విక్రయాలు చేయాల న్నారు. నిబంధనలకు విరుద్ధంగా, అనుమతులు లేకుండా దీపావళి మందు గుండు సామాగ్రి కలిగి ఉన్నా, తయారుచేసినా లేదా అనధికార ప్రదేశాలలో నిల్వ ఉంచినా, విక్రయాలు జరిపినా అటువంటి వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటా మన్నా రు. అనుమతి పొందిన దుకాణదారులు అధికారులు సూచించిన సమయం వరకు మాత్రమే విక్రయాలు నిర్వహించాలని తెలిపారు. దీపావళి పర్వదినం రోజున సబ్ డివిజన్ ప్రజలు ఆనందంగా జరుపుకోవాలన్నారు. టపాసులు కాల్చే సమయంలో జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా చిన్న పిల్లల పట్ల జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఎక్కడైనా ప్రమాదం చోటు చేసుకున్నా, అక్రమంగా టపా సులు విక్రయిస్తున్నా వెంటనే డయల్ 100 లేదా డయల్ 112 కి గాని లేదా సంబంధిత పోలీసు స్టేషన్ కు గాని సమాచారం అందించాలని, సమా చారం చేంవేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు.



## చెకుముకి సంబరాల వాల్ పోస్టర్ ఆవిష్కరణ

మార్కాపురం, మేజర్‌న్యూస్: జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో ఈనెల 18వ తేదీన అన్ని పాఠశాలల్లో జరగనున్న చెకుముకి సైన్స్ సంబరాలకు సంబంధించిన వాల్ పోస్టర్‌లను ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా జనవిజ్ఞాన వేదిక జిల్లా ఆరోగ్య కన్వీనర్ డాక్టర్ బి.శరత్ మాట్లాడుతూ అన్ని పాఠశాలల్లో 8,9,10 తరగతులు చదువుతున్న విద్యార్థులందరూ ఈ సంబరాలలో పాల్గొనాలన్నారు. విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికితీసేందుకు ఈ సంబరాలను నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా నాయకులు ఒద్దుల వీరారెడ్డి, జన విజ్ఞాన వేదిక జిల్లా నాయకులు యు.వెంకట్రావు ఏనుగుల రవికుమార్, గుండాల ముక్తేశ్వరరావు, మర్రిపూడి శ్రీనివాసులు, కే.సాయి కృష్ణ, డి.శంకర్ రెడ్డి, వై.శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.



## ఆగి ఉన్న ఆటోనుఢీ కొట్టిన కారు

### - ముగ్గురికి తీవ్ర గాయాలు

పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: మండలంలోని యడవల్లి గ్రామం సమీపంలోని తిరుమలనాథ స్వామి గుడి సమీపంలో ఆగి ఉన్న ఆటోను కర్ణాటక చెందిన కారు ఢీకొనడంతో ఆటోలో ఉన్న ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. అయిన ముక్కుల గ్రామానికి చెందిన చిట్యాల సరస్వతికి రెండు కాళ్లు విరిగినవి. ఒడిచర్ల కృష్ణారెడ్డికి తలకు తీవ్ర గాయం అయింది. అల్లు నారాయణమ్మకు గాయలయ్యాయి. క్షతగాత్రులను ఆటోలో



దోర్నాల ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. డాక్టర్ సంజీవ్ వైద్యచికిత్సలు అందించారు. చిట్యాల సరస్వతికి ఒడిచర్ల కృష్ణారెడ్డిలకు మెరుగైన చికిత్స కొరకు నరసరావుపేటకు తరలించారు. అల్లు నారాయణమ్మ, దోర్నాల ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స పొందుతున్నారు. దోర్నాల ఎస్ఐ వి.మహేష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తే కేసులు నమోదు: ఎస్ఐ



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలో బహిరంగంగా మ ద్యం సేవించినా అదేవిధంగా అసా ంఘిక కార్యకలాపాలకు పాల్పడిన కేసులు నమోదు చేసి కఠినచర్యలు తీసుకుంటామని యస్ఐ యం.వెంకటేశ్వర నాయక్ అన్నారు. బుధవారం మండలకేంద్రమైన సిఎస్ పురం పరిసరాల్లో యస్ఐ స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా యస్ఐ మాట్లాడుతూ బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించరాదని అదేవిధంగా అసాంఘిక కార్యకలాపాలు నిర్వహించరాదని చట్టాన్ని అతిక్రమిస్తే కఠినచర్యలు తీసుకుని కేసులునమోదు చేస్తామని తెలిపారు. అదేవిధంగా వాహనదారులు ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటించి ప్రమాదాలు జరగకుండా హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని అంతేకాకుండా మితిమీరిన వేగం అతి ప్రమాదకరమని వాహనదారులు ప్రభుత్వ నియమాలు ఖచ్చితంగా పాటించి పోలీసువారికి సహకరించాలని యస్ఐ యం.వెంకటేశ్వరనాయక్ అన్నారు.

## నాగులపాలెం సర్వీస్‌రోడ్ పరిష్కారానికి ఎమ్మెల్యే ఏలూరి చొరవ



పర్చూరు, మేజర్‌న్యూస్: పిడుగురాళ్ల–ఓడరేవు జాతీయ రహదారి మార్గంలో నాగులపాలెం గ్రామం వద్ద సర్వీస్ రోడ్డు లేకపోవడం, డ్రెయిన్ తక్కువ వెడల్పు స్థానిక ప్రజలకు ఇబ్బందిగా మారుతుందని గ్రామస్థులు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు దృష్టికి తీసుకె ళ్లారు. సమస్యపై స్పందించిన ఎమ్మెల్యే ఏలూరి వెంటనే హైవే అధికారులు, హైవే కాంట్రాక్టర్‌తో చర్చించి, సంబంధిత ప్రదేశంలో అధికారులు, కాంట్రాక్టర్ నవీన్, స్థానిక నాయకులు ఫ్యాక్టరీ శ్రీను, అడ్డగడ్డ వెంకటేశ్వర్లు, శోభన్, క్యాంప్ కార్యాలయ ప్రతినిధి ఆవిర్నేని శ్రీకాంత్‌లతో క్షేత్రస్థాయి పరిశీలన చేయించారు.స్థానిక అభ్యర్థనలను పరిగణనలోకి తీసుకుని, డ్రెయిన్ వెడల్పును 6 మీటర్లుగా పెంచడం, సర్వీస్ రోడ్ నిర్మాణం ప్రారంభించాలని అధికారులు నిర్ణయించారు. నాగులపాలెం పిడుగురాళ్ల రహదారి బాపట్ల జిల్లాలో ప్రధాన వాణిజ్య మార్గంగా ఉండటం, పెద్ద ఎత్తున వ్యవసాయ ఉత్పత్తులు, నిర్మాణ సామగ్రి రవాణా, ట్రాఫిక్ రాకపోకలు జరుగుతుండటం ఎమ్మెల్యే గుర్తించారు. సర్వీస్ రోడ్ లేకపోవడం వల్ల ప్రజల భద్రతకు ముప్పు, వర్షాకాలంలో నీటి నిల్వలు ఏర్పడుతున్నాయని ఆయన వివరించారు. అనంతరం ఎమ్మెల్యే ఏలూరి ప్రమాద రహిత రవాణా, భవిష్యత్తు సౌకర్యం కోసం సాంకేతిక మార్పులు తక్షణం చేపట్టాలని సూచించారు. ఎమ్మెల్యే ఏలూరి చొరవతో హైవే అధికారులు కాంట్రాక్టర్ సమస్య పరిష్కరిస్తామని పేర్కొన్నారు.

## విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలి: ఎస్ఐ



చీరాల, మేజర్‌న్యూస్: బాపట్ల జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్ ఆదేశాల మేరకు చీరాల డి.ఎస్.పి మోయిన్ సూచనలతో చీరాల మండలం ఈపురుపాలెం, గవినివారిపాలెంలో జడ్పి హైస్కూల్‌లో మంగళవారం విద్యార్థిని విద్యార్థులకు చీరాల సబ్ డివిజన్ శక్తి బృందం వారు, ఈపురుపాలెం ఎస్సై చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఈపురుపాలెం ఎస్సైతో చీరాల సబ్ డివిజన్ శక్తి బృందం ఎస్సైహరి బాబు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. అలాగే ఎవరైనా ఈవ్ టీజింగ్, బాల్య వివాహాలు అరికట్టే విధంగా ఈ యాప్ ఉపయో గపడుతుందని వివరించడం జరిగిందన్నారు. గుడ్ టచ్ – బ్యాడ్ టచ్ గురించి తెలియజేస్తూ అలా మనల్ని ఎవరైనా ఇబ్బంది పెడితే వెంటనే మన తల్లిదండ్రులకు మీరు చదువుకునే పాఠశాల గురువులకు చెప్పాలని, అదే విధంగా రోజురోజుకు పెరుగుతున్నటు వంటి సైబర్ నేరాల నేపథ్యంలో విద్యార్థులకు సోషల్ మీడియాలో ఫేస్బుక్లో ఇంస్టాగ్రామ్‌లలో వచ్చే ఫేక్ న్యూస్‌లతో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో ట్రైనింగ్ ఉమెన్ ఎస్సై అలేఖ్య సుబ్బారావు, సునీత, ధనలక్ష్మి పాల్గొన్నారు.

## జిఎస్టీ తగ్గింపుతో జీవన ప్రమాణాలు మెరుగుదల



కనిగిరి, మేజర్‌న్యూస్: జిఎస్టీ తగ్గింపుతో ప్రజల జీవన ప్రమాణాలు మెరుగు పడతాయని పట్టణ టీడీపి అధ్యక్షులు షేక్ ఫిరోజ్ అన్నారు. ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆదేశాల మేరకు, సూపర్ జీఎస్టీ–సూపర్ సేవింగ్స్ కార్యక్రమం భాగంగా కనిగిరి మున్సిపాలిటీ 20వ వార్డులోని విజేత కాలేజీలో టిడిపి నాయకులు బుధవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సంధర్భంగా మాట్లాడుతూ జిఎస్టీ రెండు స్లాబులుగా పరిమితం చేయడం వల్ల కిరాణా సామాగ్రి, రోజువారి నిత్యావసరాలు, ఆరోగ్యం, జీవిత భీమా, స్టేషనరీ వంటి వాటిమీద జిఎస్టీ రేట్లు తగ్గించారని తెలిపారు .ఈ కార్యక్రమంలో కళా శాల అధ్యాపకులు ఏలూరు సుబ్బారావు, అరుణోదర్,క్లస్టర్ ఇంచార్జ బుల్ల బాలబాబు, రాష్ట్ర ఐటీడీపీ ఉపాధ్యక్షుడు షేక్ జంషీర్, మాజీ జడ్పీ కో–ఆప్షన్ సభ్యుడు షేక్ షరీఫ్, తెలుగు యువత అధ్యక్షుడు అచ్చాల రవి, కో క్లస్టర్ ఇంచార్జ ఉండేలా శ్రీనివాసరెడ్డి, మదన మురళి, పదవ వార్డు ఇంచార్జ్ మిన్ను, పాతూరు నాగ, మురళి, సచివాలయం సిబ్బంది, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.



## గోకులాలను సద్వినియోగం చేసుకోవాలి: ఎపిడి

అద్దంకి మేజర్ న్యూస్. గోకులాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఏపీడీ సింగయ్య అన్నారు.అద్దంకిలోని గోపాలపురంలో క్యాటిల్ షెడ్ నిర్మాణాలను చీరాల డివిజన్ ఏపిడి సింగయ్య బుధవారం పరిశీలించారు. లబ్ధిదారులకు పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. చీరాల డివిజన్ పరిధిలో 381 షెడ్ల మంజూరు జరిగిందన్నారు. అందులో 179 మంది లబ్ధిదారులు నిర్మాణాలు ప్రారంభించారన్నారు. ఏవైనా సమస్యలు ఉంటే స్థానిక ఎపిఓను కలవాలని సూచించారు.

**ఈ కేవైసీతో భోగస్ హాజరుకు చెక్...**

ఉపాధి హామీ కూలీలకు ఈ కేవైసీ తీసుకోవడం వలన బోగస్ హాజరుకు చెక్కు పెట్టినట్లు అవుతుందని ఏపీడీ సింగయ్య అన్నారు. జిల్లాలో ఇప్పటివరకు 35% మాత్రమే ఈ కేవైసీ నమోదయిందని మరో రెండు రోజుల్లో నోరు శాతం పూర్తవుతుందని తెలిపారు. కార్యక్రమంలో ఆయనతోపాటు ఏపీవో కోటేశ్వరి, సిబ్బంది ఉన్నారు.



## శక్తియాఫ్‌పై విద్యార్థులకు అవగాహన

నిజాంపట్నం, మేజర్‌న్యూస్: చిన్నపిల్లల పట్ల జరుగుతున్న సైబర్ నేరాల గురించి విద్యార్థులు నూతన చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని నిజాంపట్నం ఎస్సై కందుల తిరుపతిరావు విద్యార్థులకు సూచించారు. ఈ మేరకు జిల్లా ఎస్పీ బి .ఉమామహేశ్వర్ ఆదేశాల మేరకు బుధవారం నిజాంపట్నంలోని బీసీ రెసిడెన్స్ గురుకుల పాఠశాల మరియు కళాశాల లో విద్యార్థులకు సైబర్ నేరాల పట్ల అవగాహన కల్పించారు.డ్రగ్స్, సీసీ కెమెరాలు యొక్క ప్రాధాన్యత మహిళలు మరియు చిన్నపిల్లలు పట్ల జరుగుతున్న నేరాల గురించి శక్తి యాప్ ఎంతగానో ఉపయో గపడుతుందన్నారు. కార్యక్రమంలో విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు దరిశిలో ఉద్యోగ, కార్మికుల సదస్సు

దర్శి, మేజర్‌న్యూస్: దరిశి పి.జె.ఎన్ కళ్యాణ మండపంలో గురువారం సాయంత్రం 4 గంటలకు ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మికుల సమస్యలపై సిఐటియు, యు.టి.ఎఫ్, జనవిజ్ఞాన వేధిక అధ్వర్యంలో జరుగుతుందని నాయకులు తాండవ రంగారావు, మీనిగ శ్రీనివాసరావు, కె.వి రమణారెడ్డి తెలిపారు. సిఐటియు ప్రకాశం జిల్లా 13వ మహాసభలు దరిశిలో జరుగుతున్న సందర్భంగా జరుగుతున్న ఈ సదస్సులో దరిశిలో నియోజక వర్గంలోని కార్మిక, ఉద్యోగ, ఉపాధ్యాయ మేధావులు పాల్గొనాలని ముఖ్య అతిథిగా మాజీ శాసన మండలి సభ్యులు కె.ఎస్ లక్ష్మణరావు పాల్గొని వర్తమాన రాజకీయ పరిస్థితులు, ట్రంప్ సుంఖాలు, జి.ఎస్.టి పన్నులు తదితర అంశాలపై వివరిస్తారని తెలిపారు.

సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల





# కూటమి ర్యాలీ అదుర్స్

## ఒంగోలులో ఏఎంసి కమిటీ ప్రమాణ స్వీకారోత్సవ భారీ బైక్ ర్యాలీ

### కాన్వాయ్‌పై మంత్రి స్వామి, ఎంపి మాగుంట, ఎమ్మెల్యేలు దామచర్ల, ఉగ్ర, బిఎన్, రియాజ్, కూటమి నేతలు ప్రజలకు అభివాదం

### మినీ స్టేడియం వద్ద ప్రారంభం, సభా వేదిక వరకు ఉత్సాహంగా ర్యాలీ

ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఒంగోలులో కూటమి ర్యాలీ అదరగొట్టారు. ఒంగోలు వ్యవసాయ మార్కెట్ యార్డు కమిటీ (ఏఎంసి) ఛైర్మన్, పాలక వర్గం ప్రమాణ స్వీకారోత్సవం సందర్భంగా నగరంలో నిర్వహించిన కూటమి శ్రేణులు ర్యాలీ ఉత్సాహంగా కొనసాగింది. స్థానిక మినీ స్టేడియం వద్ద నుంచి ప్రారంభమైన ఈ ర్యాలీలో తెలుగుదేశం పార్టీ, జనసేన, బిజేపి శ్రేణులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కాన్వాయ్‌పై రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖామంత్రి డా. డోలా శ్రీబాలవీరాంజనేయ స్వామి, ఒంగోలు ఎంపి మాగుంట శ్రీనివాసులురెడ్డి, ఒంగోలు, కనిగిరి శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్, డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి, ఒడా ఛైర్మన్ షేక్ రియాజ్, ఏఎంసి ఛైర్మన్ వెంకట్రావు, జనసేన నాయకులు కంది



రవిశంకర్‌లతో పాటు కూటమి ముఖ్యనేతలు ప్రజలకు అభివాదం చేస్తూ ర్యాలీ ముందుకు కొనసాగింది. నగరంలో ప్రధాన రహదారుల మీదగా సభా స్థలి ఏ1 కన్వెన్షన్ హాలు వరకు ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో టిడిపి, బిజేపి, జనసేన శ్రేణులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు.





# విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు ప్రభుత్వం పెద్దపీట

## సంక్షేమ హాస్టళ్లల్లో విద్యతో పాటు ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలి

### జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు అధికారులకు ఆదేశం

ఒంగోలు, మేజర్‌న్యూస్: పేద విద్యార్థులు సమాజంలో ఉన్నత స్థాయికి ఎదగాలన్నదే రాష్ట్ర ప్రభుత్వం ప్రధాన ఉద్దేశ్యమని, సంక్షేమ శాఖల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న హాస్టళ్ళలో ఉంటున్న పేద విద్యార్థులకు మంచి విద్య, భోజనము, వసతితో పాటు ఆరోగ్యంపై మరింత దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు, అధికారులను ఆదేశించారు. బుధవారం ఒంగోలు కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో సాంఘిక సంక్షేమ శాఖ, బీసీ సంక్షేమ, గిరిజన సంక్షేమ, ఐసిడిఎస్., మైనా రిటీ, దివ్యాంగుల తదితర సంక్షేమ శాఖల అధికారులతో ప్రత్యేక సమావేశమయ్యారు. రెసిడెన్షియల్ విద్యాలయా లతో పాటు హాస్టళ్లలో ఉన్న మౌలిక సదుపాయాలు, సొంత - అద్దె భవనాలు, వాటిని ఉన్నతాధికారులు తనిఖీ చేస్తున్న తీరు, విద్యార్థులకు అందచేస్తున్న ఆహార నాణ్యత, మెనూ అమలు - సమస్యలు, నిర్వహిస్తున్న వైద్య పరీక్షలు తదితర వివరాలపై కలెక్టర్ సమగ్రంగా చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పేద విద్యార్థులు సమాజంలో ఉన్నత స్థాయికి ఎదగాలన్నదే రాష్ట్ర ప్రభుత్వం ప్రధాన ఉద్దేశ్యమన్నారు. సంక్షేమ శాఖల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న హాస్టళ్ళలో ఉంటున్న పేద విద్యార్థులకు మంచి విద్య, భోజనం, వసతితో పాటు ఆరోగ్యంపై మరింత దృష్టి



సారించాల్సిన భాధ్యత అధికారులపై ఉందన్నారు. మండలాన్ని యూనిట్‌గా తీసుకుని మండలంలోని ప్రతి హాస్టల్‌ను ఒక మండల అధికారి దత్తత తీసుకొని పర్యవేక్షించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి లక్ష్మానాయక్, బీసీ సంక్షేమ అధికారి నిర్మల జ్యోతి, గిరిజన సంక్షేమ అధికారి వరలక్ష్మి, ఐసిడిఎస్ పిడి సువర్ణ, దివ్యాంగుల సంక్షేమ శాఖ సహాయ సంచాలకులు సువార్త, సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలల జిల్లా సమన్వయ అధికారి జయ, ఎస్సి, బీసీ కార్పొరేషన్ ఈడిలు అర్జున్ నాయక్, వెంకటేశ్వర రావు అధికారులు పాల్గొన్నారు.

# ప్రగల్భాలు మానుకో...

### అద్దంకికి ఆరో కృష్ణుడు అశోక్‌కుమార్

### రాష్ట్రంలో రాజారెడ్డిది కాదు అంబేద్కర్ రాజ్యాంగం నడుస్తోంది

### టిడిపిని మంత్రి రవికుమార్‌ను విమర్శిస్తే తీవ్ర పరిణామాలు.

### మండల పార్టీ మాజీ అధ్యక్షులు సోమేపల్లి శ్రీనివాసరావు ఆగ్రహం

ముండ్లమూరు, మేజర్‌న్యూస్: అద్దంకి నియోజకవర్గం వైసిపి ఇన్చార్జ్ డాక్టర్ చింతలపూడి అశోక్ కుమార్ పై మండల టిడిపి మాజీ అధ్యక్షులు సోమే పల్లి శ్రీనివాసరావు




ధ్వజమెత్తారు. ఇటీవల అద్దంకి లో జరిగిన వైసీపీ నాయ కుల పరిచయ కార్యక్రమంలో ఆ పార్టీ ఇంచార్జ్ డాక్టర్ అశోక్ కుమార్ వివాదాస్పద వ్యాఖ్యలు చేశారని శ్రీను మండిపడ్డారు. ఈ సందర్భంగా శ్రీను మాట్లాడుతూ వైద్యో నారాయణ హరి అని ప్రజలు నమ్ముతున్నారని అలాంటి వైద్య వృత్తికి కళంకం తేవద్దని హితావు పలికారు. అశోక్ కుమార్ 2029లో అద్దంకిని కొడుతున్నామని దానిని జగన్కు బహుమతిగా అందిస్తామని అనడం విడ్డూరంగా ఉందన్నారు.

# అన్నదాతలకు అండగా నిలవాలి






**మొదటి పేజీ తరువాయి** ఒడా ఛైర్మన్ షేక్ రియాజ్, యర్రగొండపాలెం ఇన్‌చార్జ్ ఎరిక్షన్ బాబు, జనసేన నాయకులు కంది రవి శంకర్, బిజేపి జిల్లా అధ్యక్షులు శెగ్గెం శ్రీనివాసరావు, ఒంగోలు అసెంబ్లీ కన్వీనర్ యోగయ్య యాదవ్, జిల్లా అధికార ప్రతినిధి బొద్దులూరి ఆంజనేయులు, కూటమి ముఖ్య నేతలు పాల్గొన్నారు. ఏఎంసి ఛైర్మన్‌గా రాచగర్ల వెంకట్రావు చేత ఎమ్మెల్యే దామచర్ల ప్రమాణ స్వీకారం చేయించారు. వైస్ ఛైర్మన్ చిట్టెం ప్రసాద్, 14 డైరెక్టర్ల చేత మార్కెటింగ్ అధికారులు ప్రమాణస్వీకారం చేయించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో మంత్రి స్వామి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అన్నీ వర్గాలకు సమన్యాయం చేస్తుందన్నారు. కష్టకాలంలో పార్టీలకు అండగా నిలిచిన వారికి తగిన రాజకీయ గుర్తింపు ఇస్తుందన్నారు. రైతుల సంక్షేమం కోసం నూతన కమిటీ పని చేయాలని సూచించారు. కొత్త సంస్కరణలతో రైతులకు మేలు జరిగేలా చూడాల



న్నారు. ప్రభుత్వంపై జగన్ చేస్తున్న అసత్య విమర్శలను ధీటుగా తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. ఎంపి మాగుంట శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ నూతన ఏఎంసి ఛైర్మన్ రాచగర్ల వెంకట్రావు మాగుంట కుటుంబంతో మంచి అనుబంధం ఉందన్నారు. పదవికి వన్నె తెచ్చేలా పని చేయాలని సూచించారు. ఒంగోలు శాసన సభ్యులు దామచర్ల జనార్ధన్ మాట్లాడుతూ పార్టీ కోసం కష్టపడిన వారికి తప్పకుండా పదవులు వరిస్తాయని భరోసాను ఇచ్చారు.ఎవ్వరు పదవులు రాలేదని అధైర్యపడొద్దని సూచించారు. రైతుల సంక్షేమం నూతన కమిటీ పని చేయాలని, తమ సహాయ సహాకారాలు వెళ్ల వేళలా ఉంటాయని స్పష్టం చేశారు. అనంతరం శాసన సభ్యులు ఉగ్ర, బీఎన్, ఇన్‌చార్జ్ ఎరిక్షన్, మారిటైం బోర్డు ఛైర్మన్ దామచర్ల సత్య, ఒడా ఛైర్మన్ షేక్ రియాజ్‌లతో పాటు పలువురు కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమానికి భారీ సంఖ్యలో విచ్చేసిన కూటమి నేతలకు నూతన ఏఎంసి కమిటి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.







# ప్రతి ఎకరంలో పచ్చదనం పరిమళించాలి



పామూరు, మేజర్‌న్యూస్: ప్రతి ఎకరంలో పచ్చదనం పరిమళించాలి వన్యప్రాణులను కాపాడటం అంటే ప్రకృతిని కాపాడటం ప్రతి కుటుంబం ఒక్క చెట్టును నాటితే భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన వాతావరణం లభిస్తుంది అని వన సంరక్షణ సమితి చైర్ పర్సన్ గుంటుపల్లి శ్రీనివాసులు అన్నారు. డివిఫిఒ ఆదేశాల మేరకు నర్రామారెళ్ల ప్రభుత్వ హైస్కూల్‌లో వన్యప్రాణి వారోత్సవాల అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విఎస్ఎస్ చైర్మన్ గుంటుపల్లి నివాసులు మాట్లాడుతూ ప్రతి ఎకరంలో పచ్చదనం పరిమళించాలి అన్నారు. 450 ఎకరాల్లో తాను ఆధ్వర్యంలో ఎర్రచందనం, అరె, నేరేడు, తేటగింజ తదితర పంటలను నాటి అభివృద్ధి చేస్తున్నామని అన్నారు. వన్యప్రాణులను కాపాడటం అంటే ప్రకృతిని కాపాడుట అని ప్రతి కుటుంబం ఒక్క చెట్టును నాటితే భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన వాతావరణం లభిస్తుందన్నారు. వన్యప్రాణి వారోత్సవాల సందర్భంగా పలు రకాల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మనోహర్ రావు, ప్రభుదాసు, రవీందర్ రెడ్డి, వెంకటరత్నం, బసవయ్య తదితరులు పాల్గొన్నారు.



## ఆపదలో ఉన్నవారిని ఆదుకోవాలి

బాపట్ల, మేజర్‌న్యూస్: ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడం కోసం స్వచ్ఛందంగా ప్రతి ఒక్కరు ముందుకు రావాలని ఫ్రెండ్స్ ఆదర్శ యూత్ ఆర్గనైజేషన్ ప్రధాన కార్యదర్శి బత్తుల సురేష్ అన్నారు. బాపట్ల పట్టణం క్రిస్టియన్ పేటకు చెందిన కూరపాటి అశోక్ అనే వ్యక్తి కిడ్నీ వ్యాధితో బాధపడుతుండగా వైద్య ఖర్చులకోసం ఫ్రెండ్స్ ఆదర్శ యూత్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో బుధవారం రూ.5వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా బత్తుల సురేష్ మాట్లాడుతూ కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న అశోక్‌కు తమ వంతు సహకారం అందించామని, వైద్య ఖర్చులకు ఇబ్బందులు పడే వారికి దాతలు సహాయం చేయడం వలన అతను పూర్తిగా మెరుగైన వైద్యం చేయించుకుని కోలుకుంటారన్నారు. ప్రతిరోజు ఎన్నో డబ్బులు వృథా చేస్తున్నామని ఆ డబ్బులను ఇలాంటి వారికి అందజేయడం ద్వారా సేవా కార్యక్రమం చేయడంతో పాటు అనారోగ్యంతో ఉన్నవారు మెరుగైన వైద్యం అందించుకొని పూర్తిగా ఆరోగ్యం వంతులుగా మిగులుతారు అన్నారు. పలువురు దాతలు ముందుకు వచ్చి అశోక్‌కు ఆర్థిక సహాయం అందజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు వేజెండ్ల శ్రీనివాసరావు, అధ్యక్షుడు బండ్రెడ్డి గోపి, కోశాధికారి జోగి సువర్ణరాజు, సభ్యులు అక్కి శీను, యలవల శ్రీనివాసరావు,పండు పాల్గొన్నారు.



## డ్రంక్ అండ్ డ్రైవ్

సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: సంతనూతలపాడు పోలీస్ స్టేషన్ వద్ద బుధవారం సాయంత్రం స్థానిక సబ్ ఇన్స్పెక్టర్ వేజెండ్ల అజయ్ బాబు ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది, డ్రంక్ అండ్ డ్రైవ్, లైసెన్సులు, హెల్మెట్ లేని వాహనాలపై దాడులు చేసి కేసులు నమోదు చేశారు. ప్రతి ఒక్క వాహనదారుడు హెల్మెట్ ధరించి ప్రయాణం చేయాలని తద్వారా ప్రమాదాలు నుండి విముక్తి పొందవచ్చునని సబ్ ఇన్స్పెక్టర్ అజయ్ బాబు ఈ సందర్భంగా వాహనదారులకు అవగాహన కలిగించారు. వాహనదారులు అందరూ తప్పక లైసెన్సులు కలిగి ఉండాలని ఎస్ఐ సూచించారు.

# సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్‌పై పట్టణంలో ర్యాలీ




రేపల్లె, మేజర్‌న్యూస్: విద్యార్థులు ఆర్థిక భావనలను కేవలం పాఠ్యపుస్తకాలకే పరిమితం చేయకుండా వాటిని తమ సొంతం చేసుకోవాలని వాణిజ్య విభాగం కామర్స్ డిపార్ట్మెంట్ ఇన్‌చార్జి, మట్టా.బుజ్జిబాబు సూచించారు.బుధవారం సూపర్ జీఎస్టీ 2.0 సూపర్ సేవింగ్స్ పై శ్రీ అనగాని భగవంతరావు (ఏ బి ఆర్) ప్రభుత్వ డిగ్రీ కళాశాల లోని వాణిజ్య విభాగం నేతృత్వం లో ఆకట్టుకునే ఉపన్యాస పోటీని విజయవంతంగా నిర్వహించారు.అనంతరం పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా ఇంచార్జ్ బుజ్జిబాబు మాట్లాడుతూ జీవిత ఆరోగ్య బీమా ప్రీమియంలపై సున్నా జీఎస్టీ, చిన్న వ్యాపారాలకు పన్ను తగ్గింపు వంటి అంశాలను వారు వివరించిన తీరు అభినందనీయం అన్నారు.ఈ పోటీ పన్నుల గురించి అవగాహన ఉన్న పౌరులను సృష్టించడానికి చాలా ముఖ్యం అని అన్నారు. వ్యవసాయం, చిన్న పరిశ్రమలకు ప్రోత్సాహం ఎరువులు, పురుగుమందులు వంటి వ్యవసాయ ఉత్పాదకాలపై పన్ను తగ్గింపు, అలాగే చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు (ఎం ఎస్ ఎం ఇ)లు కలిగే ప్రయోజనాలను గురించి తెలిపారు.రాష్ట్రంలోని గృహ వినియోగదారులకు ఏటా సుమారు ?8,000 కోట్ల ఆదా అవుతుందన్న సూపర్ సేవింగ్స్ అంశాన్ని విద్యార్థులు ప్రభావవంతంగా హైలైట్ చేశారని తెలిపారు. ఈ అంశంపై వక్తృత్వ పోటీ న్యాయ నిర్ణేతల బృందం కామర్స్ అధ్యాపకులు డాక్టర్ .పి.మురళి, ఆంధ్ర అధ్యాపకులు డాక్టర్.బాలమద్దయ్య వ్యవహరించారు. అనంతరం విజేతలు మొదటి బహుమతి యం.శంకర్ గణేష్, బీకాం ద్వితీయ సంవత్సరం విద్యార్థి ద్వితీయ బహుమతి నీ.లీలా సాయి లక్ష్మి బీకాం తృతీయ సంవత్సరం విద్యార్థిని గెలుపొందారని తెలిపారు.



## వివాహ వేడుకలలో జంకె

మార్కాపురం రూరల్, మేజర్‌న్యూస్: పట్టణంలోని పెద్దనాగులవరం గ్రామంలో దేరంగుల వారి వివాహ వేడుకల్లో నెల్లూరు పార్లమెంట్ పరిశీలకులు ఏపీఐఐసి మాజీ చైర్మన్ మార్కాపురం మాజీ శాసనసభ్యులు జంకె వెంకట రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఫార్మర్ చాట్ యాప్‌పై అవగాహన



బెస్తవారిపేట, మేజర్‌న్యూస్: మండలంలోని పూసలపాడు గ్రామం, రాచర్ల మండలంలోని వెలుపల్లి గ్రామాలలో ఈ రోజు రైతు అవగాహన సమావేశాలు నిర్వహించారు. ఉద్యానశాఖ అధికారి శ్రీమతి స్వేత గారు గ్రామ స్థాయి ఉద్యాన సహాయకులతో కలిసి ఈ సమావేశాలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె ఉద్యానశాఖ ఆధ్వర్యంలో రైతులకు అందుబాటులో ఉన్న పథకాలు, సబ్సిడీలు మరియు ఉద్యానశాఖ-డిజిటల్ గ్రీన్ ట్రస్ట్ భాగస్వామ్య కార్యక్రమాలపై రైతులకు సమగ్రంగా వివరించారు. డిజిటల్ గ్రీన్ సంస్థ రీజినల్ టెక్నికల్ కోఆర్డినేటర్ కమ లాకర్ రైతులకు ఆధునిక సాంకేతిక పరిష్కారాల ప్రాముఖ్యతను తెలియజేశారు. మైక్రోసాఫ్ట్ సంస్థ భాగస్వామ్యంతో రైతుల కోసం డిజిటల్ గ్రీన్ ట్రస్ట్ రూపొందించిన ఫార్మర్ చాట్ యాప్‌పై గురించి అవగాహన కల్పించి, యాప్ విని యో గం, అందించే సేవలు, రైతులకు కలిగే ప్రయో జనాలపై ప్రదర్శన ఇచ్చారు. కార్యక్రమ ంలో అధికారులు, రైతులు చురుకుగా చర్చల్లో పాల్గొన్నారు. అన్ని రైతులు గూగుల్ ప్లే స్టోర్ నుండి ఫార్మర్ చాట్ యాప్‌పైను డౌన్లోడ్ చేసు కొని, వ్యవసాయానికి సంబంధించిన సల హా లు, వాతావరణ సమాచారం, మార్కెట్ ధర లు వంటి వివరాలను తెలుసుకోవాలని విజ్ఞప్తి చేశారు.



## ఈశ్వరయ్యని పరామర్శించిన అన్నా

మార్కాపురం, మేజర్‌న్యూస్: పట్టణంలోని 20వ వార్డుకు చెందిన మాజీ సైనికుడు సి.హెచ్.ఈశ్వరయ్య అనారోగ్యానికి గురై చికిత్స అనంతరం వారి స్వగృహంలో విశ్రాంతి తీసుకుంటుండగా విషయం తెలుసుకున్న గిద్దలూరు మాజీ శాసనసభ్యులు ,మార్కాపురం నియోజక వర్గ వైఎస్సార్సీపీ ఇంచార్జి అన్నా రాంబాబు ఈశ్వరయ్యని పరామర్శించి ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు.

## నటుకుల కృష్ణని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే అన్నా

మార్కాపురం, మేజర్‌న్యూస్. మార్కాపురం పట్టణంలోని 24వ వార్డుకు చెందిన నటుకుల కృష్ణ మోకాలుకు శస్త్ర చికిత్స చేయించుకొని వారి స్వగృహంలో విశ్రాంతి తీసుకుంటుండగా విషయం తెలుసుకున్న గిద్దలూరు మాజీ శాసనసభ్యులు, మార్కాపురం నియోజకవర్గ వైఎస్సార్సీపీ ఇంచార్జి అన్నా రాంబాబు నటుకుల కృష్ణని వారి స్వగృహానికి వెళ్లి పరామర్శించడం జరిగింది.

# వైఎస్ జగన్ పర్యటన ఆగేది లేదు: మాజీ ఎమ్మెల్యే కదిరి



కనిగిరి, మేజర్‌న్యూస్: నర్సీపట్నం నియోజకవర్గంలో మాకవరపాలెం మండలం భీమబోయినపాలెంలో గురువారం మెడికల్ కళాశాల భవనాలను పరిశీలించడానికి వస్తున్న మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డిని అడ్డుకోవడానికి కూటమి ప్రభుత్వం కుట్ర చేస్తున్నదని మాజీ ఎమ్మెల్యే ,విశాఖపట్నం పార్లమెంటు వైసీపీ పరిశీలకులు కదిరి బాబురావు అన్నారు. బుధవారం కదిరి బాబురావు విశాఖపట్నం వైసిపి పార్టీ కార్యాలయంలో జిల్లా పార్టీ అధ్యక్షులు కెకె రాజుతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వైఎస్ జగన్ పర్యటనకు భద్రత కల్పించాలని మూడు రోజుల క్రితమే అనకాపల్లి ఎస్పీ విశాఖ సిపిని కోరామని ఇప్పటివరకు కాలయాపన చేసి వారు జాతీయ రహదారిపై రోడ్డు మార్గంలో రావడానికి అనుమతి లేదని చెప్తున్నారని ప్రతిపక్ష నేతగా ప్రజా సమస్యలు తెలుసుకోవడానికి వస్తున్నప్పుడు మీ పర్మిషన్ ఎవరికి కావాలంటూ ధ్వజమెత్తారు. తమ నాయకుడు రోడ్డు మార్గానే మాకవర పాలానికి మెడికల్ కళాశాల సందర్శనకు వెళ్తారని తెలిపారు. ఎవరు ఎన్ని అడ్డంకులు సృష్టించిన జగన్మోహన్ రెడ్డి పర్యటన విజయవంతం చేస్తామని తెలిపారు. పోలీసులు,అధికారులు అడ్డంకులు సృష్టించడం దుర్మార్గమని అన్నారు. భవిష్యత్‌లో వైఎస్ జగన్ రాష్ట్రంలోని అన్ని మెడికల్ కాలేజీలను సందర్శిస్తారని కదిరి బాబురావు తెలిపారు.



## తల్లిపాలు బిడ్డకు అమృతంతో సమానం

కనిగిరి, మేజర్‌న్యూస్: తల్లిపాలు బిడ్డకు అమృతంతో సమానమని అంగన్వాడీ సూపర్ వైజర్ సుమతి అన్నారు .బుధవారం కనిగిరి పట్టణంలోని ఎన్జీఓ కాలనీ అంగన్వాడీ కేంద్రంలో పోషణ మాసోత్సవాలు నిర్వహించారు .ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బిడ్డ పుట్టిన వెంటనే తల్లి ముర్రుపాలు పట్టించాలన్నారు .తల్లిపాలు మొదటి వ్యాధి నిరోధక టీకాగా కూడా పని చేస్తాయన్నారు .6నెలలు వరకు కేవలం తల్లిపాలు, 7వ నెల నుండి అదనపు పోషకహారం,2సంవత్సరాల వరకు తల్లిపాలు కొనసాగించడం వంటి విషయాలపై తల్లులకు అవగాహన కల్పించారు .అనంతరం ఎక్కువ నెలలు తల్లిపాలు ఇచ్చిన నలుగురు తల్లులకు బహుమతి ప్రదానం చేసి ప్రోత్సహించారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ సుజాత, ఏఎన్ఎమ్ దొరసానమ్మ, ఆశా వర్కర్లు, తల్లులు పాల్గొన్నారు.

## నైపుణ్యాభివృద్ధి ఆధ్వర్యంలో శిక్షణ తరగతులు

రేపల్లె, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో రేపల్లె శ్రీ ఏ బి ఆర్ గవర్నమెంట్ కళాశాలలో ఏర్పాటు చేసిన స్కిల్ హబ్ నందు జరుగు ఉచిత నైపుణ్యాభివృద్ధి శిక్షణ తరగతుల కొరకు ముందస్తు రిజిస్ట్రేషన్ ప్రక్రియ ప్రారంభించబడినది అని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్. . టి . సి . రవిచంద్ర కుమార్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.కళాశాలలో ఏర్పాటు చేసిన స్కిల్ హబ్- సెంటర్ నందు అకౌంట్స్ అసిస్టెంట్ కోర్సు నందు ఉచిత శిక్షణ ఇచ్చి శిక్షణ విజయవంతంగా పూర్తి చేసిన అనంతరం అభ్యర్థులకు భారత ప్రభుత్వ సంస్థ అయిన జాతీయ నైపుణ్యాభివృద్ధి సంస్థ(ఎన్ ఎస్ డి సి) ఆంధ్ర రాష్ట్ర ప్రభుత్వ నైపుణ్యాభివృద్ధి సంస్థ(ఎ పి ఎస్ ఎస్ డి) వారిచే సర్టిఫికెట్ జారీ చేయబడును అని తెలిపారు. అర్హతను బట్టి అభ్యర్థులకు వివిధ కంపెనీలలో ఉద్యోగ అవకాశములు కల్పించబడును తెలియచేశారు .అభ్యర్థుల వయస్సు కనీసం 18 నుండి 35 సంవత్సరాలు కలిగిన పు/స్త్రీ అభ్యర్థులు ఇంటర్ లేదా డిగ్రీ చదివినవారు అర్హులు ఈ కోర్సులకొరకు ఆసక్తి గలవారు క్రింద ఇవ్వబడిన లింక్ లో రిజిస్టర్ చేసుకొనవలెనని తెలియచేశారు.రిజిస్ట్రేషన్ లింక్: https://forms.gle/xcoDMaXPpRjkjBST6. మరిన్ని వివరములకు స్కిల్ డెవలప్ మెంట్ రేపల్లె కోఆర్డినేటర్ సి.హెచ్.రవి కుమార్ ను 903 2384374 ఫోన్ నంబర్ నందు సంప్రదించవలెనని ప్రిన్సిపాల్ తెలిపారు.

సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల



## వాసవి క్లబ్ గవర్నర్‌గా వేణు

నాగులుప్పలపాడు, మేజర్‌న్యూస్: నాగులుప్పలపాడు మండలం ఉప్పుగూడూరు కి చెందిన అమరా వేణు వాసవి క్లబ్ వి205ఎ జిల్లా డివిజన్‌కు 2026 సంవత్సరానికి నూతన గవర్నర్ గా ఎన్నికయ్యారు. ఒంగోలులో వాసవి విద్యానిది భవన్‌లో జరిగిన కార్యక్రమంలో నూతన కమిటిని ఎన్నుకున్నారు . సెక్రటరీగా చలువాది సుబ్రమణ్యం, ట్రెజరర్ గుర్రం రంగనాథ్, సెక్రటరీ సర్వీసెస్ పులకణం రాజేష్ బాబు(రాజా), వైస్ గవర్నర్ చందా వెంకట స్వామి, ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎలక్షన్ ఆఫీసర్ ఊటుకూరి ఉమా అన్నపూర్ణ, ఐఈసికె వి.సురేష్ బాబు, కనమర్లపూడి హరిప్రసాదరావు, విబివి సత్యనారాయణ, పేర్ల సత్యనారాయణ, 2025 గవర్నర్ చుండూరి గాయత్రి, జిల్లా అధికారులు పాల్గొన్నారు.



## మాదకద్రవ్యాలపై విద్యార్థులకు అవగాహన

బాపట్ల, మేజర్‌న్యూస్: మాదక ద్రవ్యాలు నియంత్రించడంలో పాఠశాల విద్యార్థులు ముఖ్యపాత్ర పోషించాలని బాపట్ల పట్టణ సీఐ రాంబాబు సూచించారు. ఈగల్ చీఫ్ ఐజిపి ఆకె రవికృష్ణ ఐపీఎస్ ఆదేశాల మేరకు బాపట్ల జిల్లా ఎస్పీ ఉమామహేశ్వర్ సూచనల మేరకు బాపట్ల పట్టణ సీఐ పర్యవేక్షణలో బాపట్ల ఈగల్ టీం ఆధ్వర్యంలో బుధవారం బాపట్ల నారాయణ స్కూల్ నందు మాదకద్రవ్యాలపై ఆవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ సిఐ రాంబాబు మాట్లాడుతూ మాదక ద్రవ్యాలు వ్యక్తిగత జీవితాన్ని కుటుంబాన్ని, భవిష్యత్‌ను నాశనం చేస్తాయన్నారు. విద్యార్థులు, యువత మాదకద్రవ్యాల వలలో చిక్కు కొకుండా జాగ్రత్త పడాలని సూచించారు. విద్యార్థులు తమ లక్ష్యాలను ఎంచుకొని క్రమశిక్షణతో ముందుకు సాగాలన్నారు. ఈగల్ టీమ్ ఆధ్వర్యంలో మాదక ద్రవ్యాల వినియోగం వాటి ప్రభావంపై విద్యార్థులకు విస్తృత అవగాహన కల్పిస్తున్నామన్నామని తెలిపారు. కార్యక్రమంలో స్కూల్ యాజమాన్యం, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## మంత్రి గొట్టిపాటి చొరవతో రూ.11.80 కోట్లతో అద్దంకి రోడ్ల ఆధునికీకరణ



అద్దంకి, మేజర్‌న్యూస్: ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ప్రాతినిధ్యం వహిస్తున్న అద్దంకి నియోజకవర్గ పరిధిలో రహదారులకు మహర్దశ పట్టింది. వైసీపీ ప్రభుత్వ హయాంలో గుంతలతో ప్రయాణాలు నరకప్రాయంగా మారిన నేపథ్యంలో ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు మంత్రి గొట్టిపాటి కోట్లాది రూపాయిలతో నియోజకవర్గంలో మౌలిక వసతుల కల్పనకు పెద్ద పీట వేస్తున్నారు. పరుచూరు - పెద జాగర్లమూడి - పురిమెట్ల (పీపీపీ) రాష్ట్ర రహదారితో పాటు సింగరకొండ పాలెం నుంచి పెద అంబడిపూడి వరకు, జె.పంగులూరు నుంచి నిడమానూరు వరకు ఉన్న మేజర్ డిస్ట్రిక్ రహదారులను రూ.11.80 కోట్లతో ఆధునీకరిస్తున్నారు. మంత్రి గొట్టిపాటి చొరవతో దీనికి సంబంధించి ప్రభుత్వం బుధవారమే నిధులను విడుదల చేసింది. పీపీపీ రోడ్డుకు రూ.8.80 కోట్లు, మిగిలిన రెండు మేజర్ డిస్ట్రిక్ రోడ్లకు రూ.3 కోట్లు మంజూరు అయ్యాయి.

### గ్రామాల్లో మెరుగైన వసతులే లక్ష్యంగా...

మంత్రి గొట్టిపాటి కోట్లాది రూపాయిలతో రోడ్లు, సైడ్ డ్రైనేజ్ కాలువలు, తాగునీటి కోసం వాటర్ ట్యాంక్ లను అందుబాటులోకి తీసుకు వస్తున్నారు. ఒకవైపు ప్రభుత్వ నిధులతో నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తున్నారు. మరోవైపు సీఎం చంద్రబాబు నాయుడు పీ4 పథకానికి అనుగుణంగా తన స్నేహితులు, దాతల సీఎస్‌ఆర్ నిధుల సహాయంతో రాష్ట్రంలో ఎక్కడాలేని విధంగా ఉన్నత పాఠశాల విద్యార్థినీ, విద్యార్థులు అందరికీ దాదాపు 10,000 సైకిళ్ల పంపిణీని లక్ష్యంగా పెట్టుకోవడమే కాకుండా ఇప్పటి వరకు సుమారు 4,000 పైగా సైకిళ్లను పంపిణీ చేశారు. మంత్రి గొట్టిపాటి చేస్తున్న అభివృద్ధి, సేవా కార్యక్రమాలతో మోడల నియోజకవర్గంగా మారుతున్న అద్దంకిని చూసి ప్రజలూ హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# గ్రామ అభివృద్ధిని అడ్డుకుంటున్న వారి సభ్యత్వాన్ని రద్దు చేయాలి



నాగులుప్పలపాడు, మేజర్‌న్యూస్: ప్రతి పరిపాలనలోనూ తప్పకుండా సహజంగా జరుగుతూ ఉంటాయి కానీ అవి మితిమీరి పోయినప్పుడు మాత్రమే ప్రజల్లో ఉత్తేజం, అన్యాయాలపై అవగాహన రూపు దాల్చి చైతన్యమైన తిరుగుబాటు మొదలవుతుంది. నాగులుప్పలపాడు మండలంలోని ఉప్పుగుం దూరు గ్రామ పంచాయితీలో పరిస్థితి ఇలాగే ఉంది. ఒకప్పుడు ఉత్తమ గ్రామ పంచాయతీగా రాష్ట్ర ప్రభుత్వాల చేత గుర్తింపు పొందిన గ్రామం అయినప్పటికీ ప్రస్తుతం ఎలాంటి మౌలిక వసతులు కూడా అందక, అభివృద్ధికి నోచుకోక అవినీతిమ యమై పోయింది. మండలంలో మేజర్ పంచాయతీ రెండు గ్రామ సచివాలయాలతో 32 మంది ఉద్యోగులు సిబ్బంది కలిగి ఉండి గ్రామ పారిశుధ్యం , నీటి నిర్వహణ గ్రామ ఆదాయ పన్ను నిర్వహణలో పూర్తిస్థాయిలో విఫలమైంది అని గ్రామ ప్రజలు ఆవేదన చెందుతున్నారు. గ్రామంలోని పారిశుధ్యం, నీటి నిర్వహణ, గ్రామపంచాయతీ ఆదాయంలో అవినీతి లాంటి పలు అంశాలపై పంచాయతీ సిబ్బందికి ఉన్నత అధికారులకు గ్రామస్తులు పలుమార్లు ఫిర్యాదులు చేసినప్పటికీ ఎలాంటి స్పందన లేకపోవడంతో బుధవారం నాడు గ్రామ ప్రజలు పంచాయతీ కార్యాలయం వద్ద నిరసన వ్యక్తం చేశారు. తొలుత సమస్యల పట్ల పంచాయితీ ఈఓ కి తెలిపి పరిష్కారం లభించకపోవడంతో మండల పరిషత్ అభివృద్ధి అధికారి టి రవికుమార్ స్పందించి వెంటనే రంగ ప్రవేశం చేశారు. ఈ నిరసనలో భాగంగా గ్రామంలో గల పలు సమస్య లను గ్రామస్తులు ఎంపీడీవో దృష్టికి తెలియపరి చారు. గ్రామంలో గత కొన్ని సంవత్సరాలుగా జరుగుతున్న అవినీతి దోపిడీని, రికార్డులు తారుమారు, సిబ్బంది పనితీరు పట్ల గ్రామ స్తులు వివరించారు. నిధులు దుర్వినియోగం చేసిన వారిపై వెంటనే కఠిన చర్యలు తీసుకొని నిధులను రికవరీ చేయవలసిందిగా కోరారు. గ్రామ సభలు పలుమార్లు నిర్వహించినప్పటికీ గ్రామ వార్డు సభ్యులు పాల్గొనకుండా సమస్యలపై తీర్మానాలు చర్చలు జరపకుండా గ్రామ అభివృద్ధికి అడ్డుగా ఉన్న సభ్యులపై వెంటనే సభ్యత్వం రద్దు చేసి ప్రత్యేక అధికారితో అవినీతి రహిత , అభివృద్ధి పరిపాలన సాగించాలని కోరారు. సమ స్యల పట్ల స్పందించిన ఎంపీడీవో ఈ అంశాలపై నివేదికనుతో ఉన్నతాధికారులకు తెలియపరుస్తానని తెలిపారు. వెంటనే గ్రామసభ ఏర్పాటు చేసి సభకు హాజరు కాని వార్డు సభ్యుల తగు చర్యలు తీసుకుం టామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాట్రగడ్డ చంద్రబాబు, కనగల కృష్ణ, టి శ్రీకాంత్, తెలగతోటి జాన్సన్, కొలకలూరి రమేష్ బాబు, శేషగిరి, మున్నంగి వెంకటరావు, మురికి పూడి ప్రకాశం, వెంకట్రావు, చంద్రశేఖర్, మీరావలి, సీమ మోహన్ రావు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## డ్రగ్స్, సైబర్ నేరాలపై డిఎస్సీ ఉపాధ్యాయులకు అవగాహన




కనిగిరి, మేజర్‌న్యూస్: జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు డ్రగ్స్ వద్దు బ్రో అనే కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని ఆల్ఫా అగ్రికల్చర్ పాలటెక్నిక్ కాలేజీలో డీఎస్సీ ట్రైనింగ్ లో ఉన్న టీచర్స్ కు ఈగల్ టీం కనిగిరి సిఐ ఎస్.కె ఖాజావలి, ఎంఈఓ నారాయణ రెడ్డి ఆధ్వర్యంలో అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ సంధర్భంగా సిఐ ఖాజావలి మాట్లాడుతూ నేటి సమాజంలో యువత డ్రగ్స్ వంటి మత్తు అలవాటు పడుతున్నారని తద్వారా వారి బంగారు భవిష్యత్ ను నాశనం చేసుకుంటున్నారని అన్నారు. ఉపాధ్యాయులు డ్రగ్స్ ,సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండి విద్యార్థులకు వాటికి ఏ విధంగా దూరంగా ఉండాలి అన్నది వారికి తెలిపారు. నేటి సమాజంలో యువత డాగ్స్‌కి ఏ విధంగా అడిక్ట్ అవుతున్నారు,విద్యార్థులు మాదకద్రవ్యాలు సేవించినట్లయితే వారి ప్రవర్తనలో కలిగే మార్పులు ఏవిధంగా ఉంటుందనే విషయాలు తెలియజేశారు. విద్యార్థుల్లో వారి ప్రవర్తన మార్పు గమనించినట్లయితే వెంటనే ఈగల్ టోల్ ఫ్రీ నెంబర్ 1972కి ఫోన్ చేసి తెలియజే యాలన్నారు. డ్రగ్స్‌కి ఎడిట్ అయిన వారిని రీ అడిక్షన్ సెంటర్లో జాయిన్ చేసి వారికి ట్రీట్మెంట్ ఇవ్వడం జరుగుతుందన్నారు. డ్రగ్స్ గురించి విద్యార్థుల తల్లిదండ్రులు వారి పిల్లలు పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. సమాజంలో జరుగుచున్న సైబర్ క్రైమ్ డిజిటల్ అరెస్ట్ గురించి మరియు గుడ్ టచ్ బాడ్ టచ్ గురించి అవగాహన కల్పించారు.

## ఇంటెన్సిఫైడ్ ఐఈసిపై అవగాహన





దర్శి, మేజర్‌న్యూస్: దర్శిలో ఏపీ సాక్స్, జిల్లా ఎయిడ్స్ నివారణ నియంత్రణ, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు చైల్డ్ ఫండ్ ఇండియా లింక్ వర్కర్ స్కీమ్ ఆధ్వర్యంలో ఐపి సుబ్బారావు కాలేజ్ ప్రిన్సిపాల్ సహకారంతో ఇంటర్ విద్యార్థులకు హెచ్ఐవి, ఎయిడ్స్, సుఖ వ్యాధుల పట్ల, డ్రగ్ డి- ఆడిక్షన్ లపై అవగాహన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చైల్డ్ ఫండ్ ఇండియా, ప్రకాశం లింక్ వర్కర్ సుబ్బారావు మాట్లాడుతూ హెచ్.ఐ.వి వ్యాధి పట్ల యువతకు హెచ్.ఐ.వి పట్ల అవగాహన కలిగి ఉండడం వల్ల హెచ్.ఐ.వి కి గురికాకుండా చూసుకో వచ్చని, చికిత్స కన్నా నివారణ మంచిదని తెలిపారు. హెచ్.ఐ.వి కేవలం అసురక్షిత లైంగిక సంబంధాలు, హెచ్.ఐ.వి ఉన్న గర్భిణీ నుండి పుట్టబోయే బిడ్డకు, హెచ్ఐవితో కలుషితమైన సూదులు, సిరంజీలు, పరీక్షింపబడని రక్తము ద్వారా మాత్రమే సంక్రమించే అవకాశం ఉందని తెలిపారు. అదేవిదంగా హెచ్.ఐ.వి ఉంది అని నిర్ధారణ అయితే జిల్లా వ్యాప్తంగా ఉన్న ఆర్ట్ కేంద్రాలు, లింక్ ఆర్ట్ కేంద్రాల ద్వారా ఉచితంగా ఆర్ట్ మందులు అందుబాటులో ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమం ప్రకాశం జిల్లాలోని అన్ని గ్రామాల్లో అవగాహన సదస్సులు సేవలు అందించడం జరుగుతుందన్నారు. ముఖ్యముగా యువత, మహిళలు, పొదుపు సంఘాలు, కార్మికులు , గ్రామ ప్రజలను భాగస్వాములు చెయ్యాలి అని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఉన్నతన్ కాలేజ్ స్టాఫ్, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## గడియారం స్థంభం సెంటర్లో నిరసన

- కేపిపిఎస్, సిఐటియు, ప్రజాసంఘాల నాయకులు
- జడ్జిపై దాడి ప్రజాస్వామ్యంపై దాడితో సమానం: కెవిపిఎస్
- పట్టణంలో కే.వీ.పి.ఎస్, సీఐటీయూ, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో నిరసన

చీరాల, మేజర్‌న్యూస్: దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బి.ఆర్. గవాయిపై ఒక మతోన్మాద న్యాయవాది చేసిన దాడి దేశవ్యాప్తంగా ఆగ్రహాన్ని రేపింది. ఈ ఘటనకు నిరసనగా కే.వీ.పి.ఎస్, సీఐటీయూ ఇతర ప్రజాసంఘాల ఆధ్వర్యంలో చీరాల గడియారస్తంభం సెంటర్‌లో బుధవారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడిన ప్రజాసంఘాల నాయకులు మాట్లాడుతూ సుప్రీం కోర్టులో మధ్యప్రదేశ్ ఖజురాహో శిల్పాలకు సంబంధించిన కేసు విచారణ జరుగుతుండగా న్యాయవాది దాడిచేయడం భారత రాజ్యాంగంపై దాడి తో సమానమని, ఇది ప్రజాస్వామ్య ఔన్నత్యాన్ని ప్రపంచం ముందుకు అవమానపరిచే చర్య అని తీవ్రంగా ఖండించారు. సనాతన ధర్మం ముసుగులో రాజ్యాంగం న్యాయ వ్యవస్థపై దాడులు జరగడం దేశ విద్రోహ చర్య అని పేర్కొన్నారు. ఒక మతాన్ని ప్రాతిపదికగా తీసుకొని దేశ చట్టవ్యవస్థను అవమానించడం దేశభక్తి కాదని ప్రశ్నించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్ఎస్ఎస్ సంస్థ దేశంలో మతోన్మాదాన్ని రెచ్చగొడుతూ రాజకీయ లబ్ధి పొందుతోందని, ఇలాంటి సంఘ వ్యతిరేక సంస్థను తక్షణం నిషేధించాలని డిమాండ్ చేశారు.స్వాతంత్ర్య ఉద్యమంలో పాత్ర లేని ఆర్ఎస్ఎస్‌ను ఎర్రకోట నుంచి ప్రధానమంత్రి కొనియాడడం సిగ్గుచేటని వ్యాఖ్యానించారు.జస్టిస్ బి.ఆర్. గవాయి దళితుడైన కారణంగానే ఆర్ఎస్ఎస్ ఉన్మాదులు పథకం ప్రకారం దాడి చేశారని అన్నారు.ఈ ఘటనపై రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి, ప్రధానమంత్రి తక్షణం స్పందించాలని కోరారు.ఈ నిరసన కార్యక్రమానికి కే.వీ.పి.ఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు లింగం జయరాజ్ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం కార్యదర్శి ఎన్. బాబురావు, సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఎమ్. వసంతరావు, దళిత మహాసభ రాష్ట్ర నాయకులు నూకతోటి బాబురావు, ఏఐబిఎస్పి నాయకులు కాటి మార్క్, ఎమ్ఆర్‌పిఎస్ నాయకులు బి. లక్ష్మీ నరసయ్య, బలహీన వర్గాల సంఘాల నాయకులు గోసాల ఆశీర్వాదం, సవనం శ్యామ్యూల్, వీ. భగవాన్ దాస్, యడం రవిశంకర్, బొల్లెద్దు సుబ్బారావు, బి. అబ్రహం, ఎస్.కే. జిలాని, ఐ.వీ. ప్రసాద్, కేబీకే రెడ్డి, వై. నాగిరెడ్డి, విమలాకర్, జె. రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన ఎస్‌డిపిఓ

హనుమంతుపాడు, మేజర్‌న్యూస్: నూతనంగా ప్రారంభానికి సిద్ధమవుతున్న హనుమంతుని పాడు పోలీస్ స్టేషన్‌ను కనిగిరి ఎస్‌డిపిఓ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ నిర్మాణం త్వరితగతిన పూర్తి చేయాలని తగిన సలహాలు సూచనలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో కనిగిరి సీఐ ఎస్.కె ఖాజావలి, హనుమంతుని పాడు ఎస్ఐ కె.మాధవరావు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

